



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శనివారం 13 సెప్టెంబర్ 2025

పేజీలు - 08


## ప్రణాళికా బద్ధంగా...

# ఉల్లి కొనుగోలు

### జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ అదితి సింగ్



కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్: జిల్లాలో పండించిన ఉల్లి పంటను రైతులకు నష్టం వాటిల్లకుండా ఎపి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు.. జిల్లా యంత్రాంగం ప్రణాళిక ప్రకారం చర్యలు చేపడుతోందని.. జిల్లా ఇంచార్జి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ఇంచార్జి కలెక్టర్, జేసీ అదితి సింగ్ అధ్యక్షతన ఎపి మార్క్ ఫెడ్ ద్వారా రైతుల నుండి నేరుగా ప్రభుత్వం చేపడుతున్న ఉల్లి పంట కొనుగోలుకు సంబంధించి జిల్లాలోని ఉల్లి రైతులు, ట్రేడర్లతో సమావేశం ఏర్పాటు చేసి,వారి నుండి అభిప్రాయాలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో పండించిన ఉల్లి పంటను రైతులకు నష్టం ..మిగతా 2వపేజీలో

## పోలీసుల బందోబస్తు మధ్య ...

# యూరియా పంపిణీ



వార్త 2పేజీలో

## బుగ్గలపల్లె హరిజనవాడలో ....

# విజృంభిస్తున్న విష జ్వరాలు

### పట్టించుకోని ఆరోగ్యాశాఖ, పంచాయతీ అధికారులు

వార్త 2పేజీలో



# కృష్ణమ్మతో.. పరవళ్లు





- జిల్లా సాగునీటి ప్రాజెక్టుల్లో 56.613 టీఎంసీల నీరు
- గండికోట రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం 26.85 టీఎంసీలు
- ప్రస్తుతం 24.50 టీఎంసీలు
- మైలవరంకు 5వేలు.. సీబీఆర్‌కు వెయ్యి క్యూసెక్కులు విడుదల
- భూగర్భజలాల పెరుగుదలపై అన్నదాతల్లో ఆనందం

కడప బ్యూరో – మేజర్‌న్యూస్

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు శ్రీశైలం జలాశయం నిండు కుండలా మారింది. దీంతో జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. ప్రధాన రిజర్వాయర్లలో చెప్పుకోతగ్గస్థాయిలో నీరు చేరింది. పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుంచి గోరకల్లుకు.. అక్కడి నుంచి అవుకు రిజర్వాయర్ మీదుగా కృష్ణా జలాలు గండికోట ప్రాజెక్ట్‌కు చేరుతున్నాయి. గండికోట పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 26.85 టీఎంసీలు. ప్రస్తుతం 24.50 టీఎంసీలున్నట్లు జల వనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. దీంతో మైలవరం, సీబీఆర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. జిల్లాలోని మొత్తం 11 సాగునీటి ప్రాజెక్టుల పూర్తి కెపాసిటీ 82.255 టీఎంసీలుగా ప్రస్తుతం 56.613 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

### జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తారు వర్షాలు..

అల్పపీడనం కారణంగా రాష్ట్రంలోని ఎగువ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కృష్ణమ్మ పరుగులు తీస్తూ గండికోటకు చేరుతుండటంతో జలాశయంలోని నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. అనుబంధ జలాశయాలకు నీటి తరలింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఫలితంగా ప్రధాన రిజర్వాయర్లు నీటితో తొణికిసలాడుతున్నాయి. నంద్యాల జిల్లా అవుకు ప్రాజెక్ట్ నుంచి గండికోటకు సుమారు ఆరు వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. మిగతా 2పేజీలో

## ప్రమాద స్థాయిలో

# కుందూ..

### మునిగిపోయిన వెల్లాల పాత వంతెన

### ఆనకట్ట నుండి30వేల క్యూసెక్కులు



రాజుపాళెం,మేజర్ న్యూస్: ఎగువ ప్రాంతంలోని నంద్యాల జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు కుందూనదికిప్రమాద స్థాయిలో వరద నీరు వచ్చి చేరుతోంది శుక్రవారం సాయంత్రం జిల్లా సరిహద్దులోని రాజోలి ఆనకట్ట నుండి 30వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం కుందూనదిలో ప్రవహిస్తుందని సంబంధిత ఇరిగేషన్ అధికారులు తెలిపారు పుణ్యక్షేత్రమైనవెల్లాల సమీపంలోని కుందూ నదిపై నిర్మించిన పాత వంతెన వరద నీటితో పూర్తిగా మునిగిపోయింది పాత వంతెన పై ఐదు అడుగుల మేర వరద నీరు ప్రవాహం ఉంది ఇక్కడ రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు కొత్త వంతెన పై ఆర్టీసీ బస్సులు వాహనదారులు ప్రయాణాలు సాగిస్తున్నారు రెవిన్యూ పోలీస్ అధికారులు కుందూ వరద ప్రవాహంపై ప్రజలను అప్రమత్తం ..మిగతా 2వపేజీలో

# ప్రమాద స్థాయిలో కుందూ

(మొదటి పేజీ తరువాయి)



చేస్తున్నారు నది సమీపంలోకి ఎవరు వెళ్ళవద్దని హెచ్చరికలు జారీ చేశారు కుందూప్రవాహం నది ఇరువైపులా కట్టల అంచు వరకు భారీ వరద ప్రవాహం కనిపిస్తోంది ఈఏడాదిలో ప్రస్తుతం అధిక వర్షాలకు కుందూ నదిలో పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరింది ఈ ప్రాంతంలో గత రెండు రోజులుగావర్షాలు కురుస్తున్నాయి పైతట్టు ప్రాంతాల్లో ఇంకా ఎక్కువగా వర్షాలు నమోదైతే నది ఇరువైపుల సాగు అయినపంట పొలాలు నీట మునిగే అవకాశాలు కనిపిస్తున్నాయి

## బ్రౌన్ గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం చల్ల బసాయ పల్లెలోని 'గ్రామీణ ప్రజా చైతన్య గ్రంథాలయం' వ్యవస్థాపకులు ఎస్.ఆర్. ప్రతాప్‌రెడ్డి సుమారు 200 పుస్తకాలను శుక్రవారం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా.చింతకుంట శివారెడ్డి, గ్రంథాలయ సహాయకులు ఎన్. రమేశ్ రావు, సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ వారు బహూకరించిన గ్రంథాల్లో 'అమ్మమ్మ గారి ఊరు', 'కథ మరిచిన మనిషి', 'నల్లమల రత్నాలు'(నానీలు), 'పల్లెలు నాడు నేడు', 'విజయ రాఘవ శతకం', 'దేశ భాషలందు తెలుగు లెస్స', 'సింహ గర్జన', 'దండెం', 'గోదావరి నానీలు', 'తొలకరి మెరుపులు', 'వజ్రాల బేహారి', 'మేలుకొలుపు', జీవన దర్శనం' లాంటి పలు విలువైన గ్రంథాలున్నాయన్నారు. గ్రంథాలయానికి పుస్తకాలు బహూకరించిన ఎస్.ఆర్.ప్రతాప్‌రెడ్డిని వారి కుటుంబ సభ్యులను యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మ అభినందించారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా.భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, గ్రంథాలయ సహాయకులు జి.హరి భూషణ్‌రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, ఎం.మౌనిక, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# పోలీసుల బందోబస్తు మధ్య యూరియా పంపిణీ

**చాపాడు,మేజర్‌న్యూస్:** చాపాడు మండల పరిధిలోని సోమపురం, అన్నవరం సచివాలయాల పరిధిలో శుక్రవారం యూరియా పంపిణి కార్యక్రమం పోలీస్ బందోబస్తూ మధ్య మండల వ్యవసాయశాఖ అధికారి దేవి పద్మలత ఆధ్వర్యంలో ప్రశాంతంగా జరిగింది. రాష్ట్రంలో యూరియా కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. రైతులు సోమాపురం సచివాలయం రైతు భరోసా కేంద్రం వద్ద శుక్రవారం ఉదయం 7గంటల నుండే బారులు తీరియున్నారు.రైతులకు కావలసినంత యూరియా రైతు భరోసా కేంద్రాలకు రాకపోవడంతో గంటల కొద్దీ వేచి చూసినా ఒకటి, రెండు బస్తాలే ఇస్తున్నారని అసంతృప్తితో వెనుదిరుగి వెళ్లిపోయారు. రైతులకు ఎకరాకు కనీసం 2బస్తాల్లన్న యూరియా ఇవ్వకపోతే మేము పంటలు ఎలాపండించుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా ఇవ్వని పక్షంలో మండల అధికారి కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హేచ్చరించారు.

# కృష్ణమ్మతో జలకళ!

(మొదటి పేజీ తరువాయి)

దీంతో జలాశయంలోని రెండు గేట్లు ద్వారా మైలవరానికి 5వేల క్యూసెక్కులు, గండికోట ఎత్తిపోతల పథకం (జీకేఎస్‌ఐ-1)లో రెండు మోటార్ల ద్వారా 1,000 క్యూసెక్కులను సీబీఆర్ జలాశయానికి తరలిస్తున్నారు. అదేవిధంగా గండికోట ఎత్తిపోతల పథకం (జీకేఎస్‌ఐ) లోని అయిదు మోటార్ల ద్వారా 550 క్యూసెక్కులను పైడిపాళెం జలాశయానికి పంపుతున్నారు. శెట్టివారిపల్లె హెడ్ రెగ్యులేటర్ వద్ద జీఎన్‌ఎస్ఎస్ ప్రధాన కాలువ ద్వారా వామికొండ రిజర్వాయర్‌కు 880 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇలా గండికోట నుంచి అనుబంధ రిజర్వాయర్లకు నీటిని విడుదల చేయడంతో ఆయా ప్రాజెక్టులు కళకళలాడుతున్నాయి. కృష్ణా జలాలతో ప్రాజెక్టులు నిండుతుండడంతో జిల్లా రైతుల్లో ఆనందం నెలకొంది. రిజర్వాయర్లలో నీరు చేరుతుండటంతో భూగర్భజలాలు వృద్ధి చెందుతాయని అన్నదాతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సరైన వర్షాలు లేక ఇప్పటి వరకు బీళ్లుగా ఉన్న భూములు తిరిగి సస్యశ్యామలంగా మారుతాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం గండికోట రిజర్వాయర్ పూర్తి కెపాసిటీ 26.85 టీఎంసీలు కాగా ప్రస్తుతం 24.50 టీఎంసీలున్నాయి. మైలవరం జలాశయం పూర్తి సామర్థ్యం 6.5 టీఎంసీ కాగా ప్రస్తుతం 5.194 టీఎంసీలు. పైడిపాళెం రిజర్వాయర్ కెపాసిటీ 6.0 టీఎంసీలు కాగా ప్రస్తుతం 5.293 టీఎంసీల నీరు చేరింది. అదేవిధంగా వామికొండ రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం 1.658 టీఎంసీలు కాగా ప్రస్తుతం 1.322 టీఎంసీల నీరుంది. ఇక సర్వరాయసాగర్ రిజర్వాయర్ నీటి కెపాసిటీ 3.060 టీఎంసీలు కాగా ప్రస్తుతం 1.003 టీఎంసీలు, సీబీఆర్ పూర్తి సామర్థ్యం 10.229 టీఎంసీలు కాగా ప్రస్తుతం 5.154 టీఎంసీలున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా తెలుగుగంగ ప్రాజెక్టు పరిధిలోని ఎస్‌ఆర్-1 పూర్తి కెపాసిటి 2.134 టీఎంసీలు కాగా ప్రస్తుతం 1.719 టీఎంసీలు, ఎస్‌ఆర్-2 పూర్తి కెపాసిటీ 2.447 కాగా ప్రస్తుతం 1.903 టీఎంసీలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇలా జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు నీటితో కళకళలాడుతున్నాయి. మొత్తం 11 ప్రాజెక్టుల పూర్తి కెపాసిటీ 82.255 టీఎంసీలుగా ప్రస్తుతం 56.613 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

**జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తారు వర్షాలు..**

అల్పపీడనం కారణంగా జిల్లాలో భారీ వర్షం కురిసింది. గురు, శుక్రవారాల్లో ఓ మోస్తారు వర్షం పడింది. మరో 24 గంటల్లో కూడా వర్షాలు పడే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. జిల్లా మొత్తం 938.6 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా కడపలో 66.2 మి.మీటర్లు కురిసింది. జూన్ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి ఈనెల 11 నాటికి జిల్లాలో 335.9 మి.మీటర్ల వర్షపాతం కురవాల్సి ఉండగా అందులో 238.9 మి.మీటర్ల వర్షపాతం కురిసినట్లు తెలుస్తోంది. అయితే ఇంకా 28.9 మీ.మీటర్ల లోటు వర్షపాతం ఉంది. గురువారం జిల్లా మొత్తం మీద 938.6 మి.మీటర్లు కురిసింది. అంటే సారిసరిన 26.1 మి.మీటర్లు నమోదైంది. ఇందులో అత్యధికంగా కడపలో 66.2మి.మీటర్ల వర్షపాతం కురిసింది.ఇతర మండలాలను పరిశీలిస్తే.. కడప డివిజన్‌లోని ఖాజీపేటలో 12.2, కమలాపురంలో 6.4, వల్లూరులో 15.4, చెన్నూరులో 10.4, ఒంటిమిట్టలో 43.2, సిద్దవటంలో 12.4, చింతకొమ్మదిన్నెలో 39.6, పెండ్లిమర్రిలో 23.2 మి.మీటర్లు కురిసింది. అదేవిధంగా బద్వేల్ డివిజన్‌లోని మైదుకూరులో 17.4, మఠంలో 8.2, బద్వేల్‌లో 25.4, గోపవరంలో 20.2, అట్లూరులో 24.4, జమ్మలమడుగు డివిజన్‌లోని కొండాపురంలో 58.6, మైలవరంలో 58.6, పెద్దముడియంలో 27.2, రాజుపాళెం 51.2, దువ్వూరులో 56.2, చాపాడులో 7.4, ప్రొద్దుటూరులో 36.8, జమ్మలమడుగులో 40.2, ముద్దనూరులో 63.4, యర్రగుంట్లలో 46.0 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది. అదేవిధంగా పులివెందుల డివిజన్‌లోని సింహాద్రిపురంలో 32.4, లింగాలలో 40.2, పులివెందులలో 18.0, వేములలో 10.0, తొండూరులో 18.4, వీరపునాయనిపల్లి 14.6, వేంపల్లెలో 18.0, చక్రాయపేటలో 16.8 మి.మీటర్ల వంతున జిల్లా మొత్తం మీద 938.6 మి.మీటర్ల వర్షం కురిసింది.

# ఆకలి అన్న ఆప్తులకు అన్నం అందించే వరప్రసాదిని అన్నా క్యాంటీన్

**చంద్రబాబు నాయుడు మానస పుత్రిక అన్న క్యాంటీన్..**

**ఆకలితో వచ్చిన వారికి అన్న క్యాంటీన్లో రుచికరమైన నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలి..**

**బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి..**

**బద్వేల్, మేజర్‌న్యూస్ :** ఆకలి అన్న ఆప్తులకు అన్నం అందించే వరప్రసాదిని అన్నా క్యాంటీన్‌అని పేద ప్రజలకు ఆకలి కడుపులతో జీవించరాదని దృఢ సంకల్పంతో పేద ప్రజలు ఆకలితో అలమడించకూడదని సంకల్పంతో చంద్రబాబు నాయుడు ఏర్పాటుచేసిన ఆయనమానస పుత్రిక అన్న క్యాంటీన్ అని ఆకలితో వచ్చిన వారికి అన్న క్యాంటీన్లో రుచికరమైన నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలిఅని బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి తెలిపారు. బద్వేల్ మున్సిపాలిటీలోని అన్న క్యాంటీన్ లను శుక్రవారం నాడు మున్సిపాలిటీ కమిషనర్ తోకలిసి టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి అన్న కాంటీన్ లో పేద ప్రజలకు అందజేస్తున్న ఆహార పదార్థాలపై తనిఖీ చేశారు. అన్నా క్యాంటీన్ లో భోజనం చేస్తున్నా ప్రజలను ఆహార పదార్థాల నాణ్యత గురించి అదేవిధంగా అన్నా కాంటీన్ కి వచ్చి ప్రజలు పట్ల నిర్వాహకులు వ్యవహరిస్తున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. నిర్వాహకులతో మాట్లాడి నాణ్యమైన ఆహార పదార్థాలు అందించి ప్రజల మన్ననలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి టిడిపి నాయకుడు సింగసాని బుజ్జి మాజీ మార్కెట్ యార్డ్ వైస్ కనుమల్లపూడి వరప్రసాద్ ఏసియన్ అధినేత డిష్ ప్రతాప్ జహంగీర్ భాష తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళికా బద్ధంగా.. ఉల్లి కొనుగోలు

(మొదటి పేజీ తరువాయి)

వాటిల్లకుండాఎపి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు.. జిల్లా యంత్రాంగం ప్రణాళిక ప్రకారం చర్యలు చేపడుతోందని.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని పిజిఆర్‌ఎస్ హాలులో జిల్లా ఇంచార్జి కలెక్టర్, జేసీ అదితి సింగ్ అధ్యక్షతన.. ఎపి మార్క్ ఫెడ్ ద్వారా రైతుల నుండి నేరుగా ప్రభుత్వం చేపడుతున్న ఉల్లి పంట కొనుగోలుకు సంబంధించి జిల్లాలోని ఉల్లి రైతులు, ట్రేడర్లతో సమావేశం ఏర్పాటు చేసి,వారి నుండి అభిప్రాయాలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో రైతులు పండించిన ఉల్లి పంటను మార్కెటింగ్ చేయడంలో ఎదురవుతున్న సవాళ్ళను అధిగమించేందుకు ఎలాంటి చర్యలను అవలంభిస్తే అనుకూలంగా ఉంటుంది ? అనే అంశంపై.. చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టరు మాట్లాడుతూ.. ఇప్పటికే ప్రారంభమైన.. మైదుకూరు, కమలాపురం ఉల్లి కొనుగోలు కేంద్రాలను ఆయా ప్రాంత ఉల్లి రైతులు సద్వినియోగం చేసుకునేందుకు అన్నిరకాల సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు.జిల్లా లోని చాలా ప్రాంతాల్లో ఇంకా ఉల్లి పంట కోతకు సిద్ధంగా ఉందని, ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యం లో పంట దిగుబడిని ఎలా సంరక్షించుకోవాలి ? ఒక్కసారి గా అధిక పంట యార్డులకు చేరితే దాన్ని ఎలా మార్కెటింగ్ చేయాలి ? అనే అంశాలను రైతులు, ట్రేడర్లతో చర్చించి.. ఉల్లి రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా, నాణ్యతను పరిగణన లోకి తీసుకుని ఈ కొనుగోలు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్ర బాబు, జిల్లా మార్క్ ఫెడ్ అధికారి పరిమళ జ్యోతి, మార్కెటింగ్ ఎడి ఆజాద్ వలి తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గలపల్లె హరిజనవాడలో

# విజృంభిస్తున్న విష జ్వరాలు



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలంలోని బుగ్గలపల్లె పంచాయతీ హరిజనవాడ కాలనీ తీవ్ర ఆరోగ్య సమస్యలతో పోరాడుతోంది. మండలంలో సరైన డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం, మురుగునీటి నిలువలతో దోమల పెరుగుదల, వర్షాకాలంలో నీరు నిలవడం వలన గ్రామాన్ని విష జ్వరాల బారిన పడేసాయి. ప్రస్తుత అకాల వర్షాలతో ఇళ్ల మధ్యలో నీరు నిలిచి దోమలు విస్తరిస్తుండటంతో, గ్రామంలోని 20-30 మంది వరకు విష జ్వరాలతో బాధపడుతున్నారు. ప్రజలు తమ ఆరోగ్యాన్ని పట్టించుకోకపోయిన అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నిసార్లు అధికారులను సంప్రదించినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోతున్నారు. గ్రామంలో డ్రైనేజ్ మాత్రమే కాదు, రోడ్ల పరిస్థితి కూడా దయనీయంగా ఉంది. ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్న బాధితులు, తమ జీవితాలను గట్టెక్కించేందుకు కనీసం అధికారులు స్పందించాలని కోరుతున్నారు.ఇప్పటికైనా మమ్మల్ని కాపాడండి అని వేదనతో విన్నవిస్తున్నారు హరిజనవాడ వాసులు. స్థానిక ఆరోగ్య శాఖ, పంచాయతీ శాఖ, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి నివారణ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వ్యాసరచన పోటీల్లో విధ్యార్థుల ప్రతిభ

**– కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి హర్షం**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** వ్యాసరచన పోటీల్లో స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చూపారు. దీంతో కరెస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి హర్షం వ్యక్తంచేశారు. శుక్రవారం శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో కర్తవ్యమే దైవం అనే అంశాలపై రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విధ్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే కరెస్పాండెంట్ విధ్యార్థులను ప్రోత్సాహం అందించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థ ప్రతినిధులు కె.సాయినాథ్, గోవర్ధన్, శివ కిరణ్, పద్మావతి, మునికుమారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు నీటి కొరత లేకుండా చేయడమే లక్ష్యం

**– 15 వ ఆర్థిక సంఘం నిధులతో త్రాగు నీటి కోసం బోర్ ఏర్పాటు**

**వైయస్ మనోహర్ రెడ్డి,మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రజలకు తాగునీటి కష్టాలు తీర్చేందుకు 15 వ ఆర్థిక సంఘం నిధులతో స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న పాత జూనియర్ హై స్కూల్ దగ్గర బోర్ వేయడం జరుగుతోందని మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి , చైర్మెన్ వరప్రసాద్, వార్డ్ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ తెలియచేశారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడా కూడా త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు, ప్రజల అవసరాల మేరకు 15 వ ఆర్థిక సంఘం నిధులు వినియోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో అమ్మవారికి విశేష పూజలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో నూతన ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని అమ్మ వారికి విశేష పూజ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మాల్లో భాగంగా శుక్రవారం శ్రావణ మాస పురస్కరిం చుకొని తెల్లవారు జామున నుండి అమ్మ వారికి పంచా మృతాభిషేకం, సహ స్రనామార్చన, లలిత సహ స్రనామం, గాయత్రి మంత్రో చ్ఛరణం కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు తూగుట్ల మధు మాట్లాడుతూ ఎంతో మహిమగల శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి ప్రతి శుక్రవారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందన్నారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిలో కంపచెట్లు తొలగింపు

**32వ వార్డు కౌన్సిలర్ మౌళి మహేశ్వర్ రెడ్డి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 32 వ వార్డు బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రధాన రహదారిలో శుక్రవారం మున్సిపాలిటీ సిబ్బంది జెసిబి సహాయంతో కంప చెట్లను తొలగించడం జరిగిం దని కౌన్సిలర్ ములి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి వెళ్లే ప్రధాన రహదారిలో కంప చెట్లు పూర్తిగా దారికి అడ్డంగా ఉండడం వలన వాహన దారులకు పాదచారులకు పలు ప్రమాదాలకు నిలయంగా మారిందని, అంతేకాకుండా రాత్రి సమయాలలో విషపురుగులు సంచరిస్తున్నాయని ఈ విషయాలను మున్సిపల్ కార్యాలయానికి తెలియజేయగా తక్షణమే స్పందించి జెసిబి సహాయంతో రహదారులకు ప్రక్కన ఉన్నటువంటి కంప చెట్లను తొలగించడం జరిగిందన్నారు. సమస్య తెలిపిన వెంటనే మున్సిపల్ సిబ్బంది స్పందించినందుకు గ్రామస్తులు కౌన్సిలర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## రైతు సేవా కేంద్రాల్లో ఉల్లి కొనుగోలు చేయాలి

**– ఏ పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆందోళన**

**– ఉల్లి పంటను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వానికి ఉల్లి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే రైతు సేవా కేంద్రాల్లో క్వింటా రు. 3 వేలతో కొనుగోలు చేయాలని కాంగ్రెస్ నేతలు డా.నర్రెడ్డి తులసిరెడ్డి, ధృవకుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పంచాయతీ పరిధిలోని చింతలమడుగుపల్లిలో రైతు గంగిరెడ్డి సాగుచేసిన ఉల్లి పంటను పరిశీలించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ కూటమి పాలనలో వ్యవసాయం దండగ అనే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులు ఏ పంట పండించిన గిట్టుబాటు ధర లేక ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, మాటలు తప్ప చేతల్లో లేవని మండిపడ్డారు. ఉల్లి కొనుగోలు చేసేందుకు వ్యాపారస్తులు ముందుకు రావడం లేదని, మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం ద్వారా ప్రభుత్వం రంగంలోకి దిగి రైతులను ఆదుకోవాలన్నారు. అలాగే శీతల గిడ్డంగి, ఆగ్రో ప్రాసెసింగ్ సెంటర్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, రామాంజీ రెడ్డి, అమర్, ఉత్తన్న, నాగరాజు, వినయ్, వెంకటేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ కేంద్రాల తనిఖీ

**రూరల్ సీ.ఐ. చల్లని దొర**



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలం వెల్లటూరు యూరియా పంపిణీ దుకాణాల కేంద్రాలను పెండ్లిమర్రి సిఐ చల్లని దొర సందర్శించి ప్రభుత్వ విధి, విధానాల ప్రకారం యూరియా పంపిణీ చేయాలని, బ్లాక్ మార్కెట్,ఇతర ఉల్లంఘనలకు పాల్పడ రాదని వారిని హెచ్చరించారు.

## బస్సు సౌకర్యంపై ప్రయాణికులు హర్షం

**– ప్రారంభించిన కూటమి నాయకులు**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఇడుపులపాయకు బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తంచేశారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ లో టిడిపి కూటమి నేతలు బస్సు సర్వీస్ ని ప్రారంభించారు. అనంతరం టిడిపి ఉపాధ్యక్షుడు వీరభద్ర మాట్లాడుతూ తమ నాయకుడు బిటెక్ రవి కృషితో బస్ సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు. తమ కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు గాలిహరిప్రసాద్, డక్కారమేష్, మహమ్మద్, అహ్మద్(సేఠ్), సునీల్, అంజీ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రైడేను తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ




**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఇందిరానగర్ లో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డాక్టర్ నాగరాజు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాకాలం వచ్చిందని నీరు నిలువ ఉండటం వల్ల దోమలు ఎక్కువుగా వృద్ధి చెందుతాయని, కాబట్టి ప్రజలందరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. వారానికి ఒకసారి ఇళ్ల లోని తొట్లు, కుండలు, బానలు శుభ్రం చేసుకోవాలని చెప్పారు. దోమ లార్వా పెరగకుండా మస్కిటో ఆయిల్ బాల్స్ ను నీరు నిలువ వున్న ప్రదేశాలలో వదిలారు.మురికి కాలువలో పేరుకు పోయిన చెత్త ను తీసివేయాలని శానిటేషన్ సిబ్బందిని అదేశించారు. తరువాత గ్రామంలో ర్యాలీ నిర్వహించి మలేరియా, డెంగ్యూ జ్వరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో తెలుగు దేశం రాష్ట్ర కార్యదర్శి ఏటూరు రామచంద్రా రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస, ఖాజా మొహిద్దీన్ ఎపిడమాలాజిస్ట్, వెంకట రెడ్డి అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్, నాగలక్ష్మి రెడ్డి సబ్ యూనిట్ అధికారి,ఏఎన్ఎం లు, ఆశాలు పాల్గొన్నారు.

## చనిపోయిన అంగన్వాడి వర్కర్‌కు మట్టి ఖర్చులు కరువాయే

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి మనోహర్**

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస :** చనిపోయిన అంగన్వాడిలకు ఆ రోజే మట్టి ఖర్చులకోసం 15 వేల రూపాయలు ఇవ్వాలని 24/2/2025 న జి ఓ ఎం ఎస్ నెం 119 రాష్ట్ర ప్రభుత్వం జారీచేసినప్పటికీ , ఐసిడిఎస్ అధికారులు చనిపోయిన వారికి మట్టి ఖర్చుల డబ్బులు ఇవ్వకపోవడం బాధాకరమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, మనోహర్, జిల్లా కార్యదర్శులు సత్యం, సుబ్బయ్య, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ లక్ష్మి దేవి బి లక్ష్మీదేవి , పొద్దుటూరు ప్రాజెక్టు కార్యదర్శి సుబ్బలక్ష్మి లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. పొద్దుటూరు నియోజకవర్గం రాజుపాలెం మండలం ఉప్పలపాడు అంగన్వాడి సెంటర్లో కార్యకర్తగా పనిచేస్తున్న సర స్వతి చనిపోయిందన్నారు. చనిపోవడం చాలా బాధాకరమని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే మట్టీ ఖర్చుల డబ్బులు ఇవ్వాల్సి ఉండగా ఐసిడిఎస్ సిడిపిఓ ఇవ్వకపోవడం బాధాకరమైన తెలిపారు. అడిగితే డబ్బులు వచ్చినప్పుడు ఇస్తామని చెప్పడం సరి అయింది కాదన్నారు. సిఐటియు యూనియన్‌గా అనేక సంవత్సరాలపాటు ఆందోళన పోరాటాలు నిర్వ హిం చి జీవో సాధించుకోవడం జరిగిందన్నారు. కానీ కడప ఐసిడిఎస్ జిల్లా అధికారులు వెంటనే స్పందించి మట్టి ఖర్చుల డబ్బులు ఇచ్చే విధంగా చూ డాలన్నారు. ఉప్పలపాడు గ్రామానికి చెందిన చనిపోయిన అంగన్వాడి కార్య కర్త కుటుంబానికి మట్టి ఖర్చులు కింద రావాల్సిన డబ్బులు వెంటనే చెల్లిం చాలని జిల్లా అధికారులను కోరారు. సిడిపిఓ అరుణ గారిని అడగగా మీ వర్కర్లందరూ మనిషికి ఇంత డబ్బులేసుకొని ఇప్పుడు ఇవ్వండి ,వచ్చిన తర్వా తమేము చెల్లిస్తామని చెప్పి వెళ్ళిపోవడం చాలా దుర్మార్గమని అన్నారు. వారి పైన తక్షణమేచర్యలు తీసుకోవాలని వారు పిడి గారికి తెలియజేశారు.

# ప్రజలందరు తమ వంతు భాద్యత తీసుకొని దోమలను నియంత్రించు కోవాలి

## సబ్ - యూనిట్,ఆఫీసర్ టి.నరసింహా రెడ్డి



**బద్వేల్ రూరల్ మేజర్న్యూస్ :** ప్రజలందరు తమ గృహాల పరిధిలో మురికి నీరు నిల్వ చేరుకోకుండా వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యవంతులుగా జీవించాలంటే తమ వంతు భాద్యత తీసుకొని దోమలను నియంత్రించు కోవాలి అని సబ్ యూనిట్, ఆఫీసర్ టి. నరసింహా రెడ్డి తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,టి. జి. పల్లి పరిధిలోని అనంత రాజాపురం సచివాలయం పరిధిలో, ప్రాథమిక ఉన్నత పాఠశాల యందు, విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం దోమలద్వారా వ్యాపించు, జ్వారాలు, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడువాపు, మొదలగు వాటిని గురించి, తెలియచేయడం జరిగింది.తదుపరి లక్ష్మీపాలెం గ్రామములో, ఫ్రైడే డ్రైడే, కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఆశా కార్యకర్తలు, ఎ ఎన్ ఎం, లచే, హౌస్ - హౌస్ లార్వా, ఫీవర్, చేయించి, ప్రజలకు దోమ కాటు ద్వారా, కలుగు జ్వరాలు, మలేరియా,ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడు వాపు, జ్వరం, గురించి ప్రజలకు, గ్రూప్ మీటింగ్ ద్వారా, అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముందు జాగ్రత్త చర్యగా,దోమకాటుకు గురికాకుండా ప్రజలు అందరుకూడా దోమ తెరలు, వాడాలని, జాతీయ కీటక జనిత వ్యాధులపై, అవగాహన కలిగి వుండాలని, టి. నరసింహా రెడ్డి, ప్రజలకు వివరించారు, ప్రతి శుక్రవారం,'ఫ్రైడే డ్రైడే "కా ర్యక్రమాన్ని, సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు కూ డా,అవగాహన కల్పించి, లార్వా లను అదుపు చేసే పద్ధతులను, తెలియ చేయాలని, ప్రజలు కూడా ప్రతి శుక్రవారం, నిల్వ ఉన్న నీటిని ఇంటిలోని అన్ని పాత్రలు, అనగా, ఎయిర్ కూలర్స్, ఫ్రీజ్ లు, డ్రమ్ములు, బానలు, తొట్లు, మొదలగు అన్ని రకాల నీటి నిల్వ లను గుర్తించి, నిల్వ ఉన్న నీటిని పార బోసి, పాత్రలు అన్ని శుభ్రం చేసి నీటిని నింపుకోవాలని, నీటిని నింపుకున్న వాటిపై, మూతలు అమర్చాలని, దోమలనియంత్రణ, ప్రజలందరి భాగస్వామ్యం తోనే అదుపు చేయగలమని, ప్రజలకు సిబ్బందికి తెలియచేయడం జరిగింది,. తదుపరి, బాలికల, వసతి గృహాన్ని సందర్శించి, పిల్లలకు సీసనల్ వ్యాదులు రాకుండా, జాగ్రత్తలు తీసుకోవాలని, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కు వారి సిబ్బందికి తెలియ చేయడం జరిగింది.సబ్ - యూనిట్, ఆఫీసర్, ప్రజలకు, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడు వాపు జ్వరం, మొదలగు, దోమలు, వాటి రకాలు, యే, దోమ యే,టైం లో కుట్టేది, యే దోమ కుట్టితే, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, రకాల జ్వరాలు వచ్చేది, ప్రజలకు, విశ దీకరించడం జరిగింది. ఆశా కార్యకర్తలకు, ఎఎన్ ఎం ఎస్, ఎమ్ పి హెచ్ ఎ, (ఎం) ఎమ్ ఎల్ హెచ్ పి, లకు ప్రతి నిత్యం గ్రామాలపై పర్యటన చేసి, ప్రజలకు అందుబాటులో వుంటూ, ఎవ్వరికి ప్రజలకు, వైద్య పరంగా ఇబ్బంది కలగకుండా, చూడాలని, ఎటువంటి జ్వరాలు వచ్చిన, ఆలస్యం చేయకుండా, సి హెచ్ సి , కి పంపాలని, ఈ సీజన్లో, ఆరోగ్య సిబ్బంది అందరూ కూడా అప్రమత్తం గా ఉండి, ప్రజలకు సేవాలాందించాలని తెలియచేసారు, ఈ కార్యక్రమంలో, హెల్త్ అసిస్టెంట్, జనార్ధన్ రావు, ఎ ఎన్ ఎం, నాగలక్ష్మి, ఎమ్ ఎల్ హెచ్ ఎ, శిరీష,ఆశా, ఈశ్వరమ్మ, స్కూల్ ప్రధానఉపాధ్యాయు రాలు భారతి,ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడల్లో ఎంపిక



**చింతకొమ్మదిన్నె మేజర్న్యూస్ :** కడప జిల్లా, చింతకొమ్మదిన్నె మండలంలోని చిన్న ముసలి రెడ్డి పల్లె (అంగడి వీధి) లోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచారు. 11.09.2025న వైయస్సార్ స్పోర్ట్స్ స్కూల్లో నిర్వహించబడిన ఎస్.జి.ఎఫ్.ఐ అండర్-17 మరియు అండర్-14 క్రీడా పోటీల్లో పాఠశాల విద్యార్థులు ఘన విజయాన్ని సాధించారు.అండర్-17 బాలుర విభాగంలోని స్విమ్మింగ్ పోటీల్లో ఏ.ఈశ్వర్ మరియు జి. మనోజ్, అలాగే అండర్-14 బాలుర విభాగంలోని సైక్లింగ్ పోటీల్లో జస్వంత్ కుమార్ రెడ్డి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. బాలికల విభాగంలో బి.బి. మరియమ్ కూడా రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల క్రీడా ఉపాధ్యాయుడు రాచకుంట అగ్గిరప్ప మరియు ప్రధానోపాధ్యాయురాలు సుజాత తెలిపారు. వారు విద్యార్థులను అభినందించడంతో పాటు, "వీరు జిల్లా స్థాయిలో మాత్రమే కాదు, రాష్ట్ర స్థాయిలో కూడా తమ ప్రతిభను ప్రదర్శించి పాఠశాల గౌరవాన్ని పెంచాలనుకుంటున్నాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు,అధ్యాపకులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేత్రదానం తో అంధ రహిత సమాజం నిర్మిద్దాం

### జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారిణి డాక్టర్ మాధవి లత



**పులివెందుల మేజర్న్యూస్ :** నేత్రదానం తో అంధ రహిత సమాజం నిర్మిద్దాం అని జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారిణి డాక్టర్ మాధవి లత పేర్కొన్నారు. 40 వ నేత్రదాన పక్షోత్సవాలు సందర్భంగా పులివెందుల స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో కడప జిల్లా కేంద్రం లోని జిల్లా అంధత్వ నివారణ సంస్థ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారిణి డాక్టర్ మాధవి లత, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, ఆర్గాన్ డొనేషన్ అన్నమయ్య జిల్లా చైర్మన్ కొత్త సుదర్శన్ ల చేతులమీదుగా కడప, అన్నమయ్య జిల్లాల లో నేత్రదానం చేసిన నేత్రదాత కుటుంబ సభ్యులకు నేత్ర దాత అమర్ రహే జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవి లత మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధత్వం తో బాధ పడుతున్న అంధుల కు చూపు ఇచ్చి ఈ ప్రపంచాన్ని చూసే బృహత్కార్యం నేత్రదానం అని, ఈ పుణ్యకార్యాన్ని మనందరం నేత్రదానం చేసేందుకు అవగాహన కలిగి, కల్పించి అంధ రహిత సమాజ నిర్మిద్దాం అని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో నేత్రదానం చేసిన నేత్రదాత కుటుంబ సభ్యులు,హర్ష కుమార్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి కోశాధికారి అనీల్,సభ్యులు జయరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ పై కూటమి ప్రభుత్వానికి బాధ్యత లేదా

### అమరావతి మీద ఉన్న శ్రద్ధ పట్టుదల రాయలసీమ ఫెండింగ్ ప్రాజెక్టుల మీద పెట్టీ పూర్తి చేయాలి - పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాసల రెడ్డి

**పులివెందుల మేజర్న్యూస్ :** రాయలసీమ పై కూటమి ప్రభుత్వానికి బాధ్యత లేదా,అమరావతి మీద ఉన్న శ్రద్ధ పట్టుదల రాయలసీమ ఫెండింగ్ ప్రాజెక్టు ల మీద పెట్టీ పూర్తి చేయాలని, పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాసుల రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమకు సాగు నీరు త్రాగు నీరు అందించ లేదు.రాష్ట్ర విభజన జరిగి 11 సంవత్సరాలు గడిచినా రాయలసీమ తన న్యాయమైన నీటి వాటా దక్కించుకోలేక పోయింది.రాయలసీమకు సాగు నీరు అందేలా సిద్ధేశ్వర ము అలుగు నిర్మించాలని పోరాటాలు ఉద్యమాలు చేస్తున్న పట్టించుకునేవారు లేరు.ప్రభుత్వాల్లో చలనం లేదన్నారు.కృష్ణా గుంటూరు జిల్లా లకు 44 శాతం నీటిని అందిస్తూ రాయలసీమ పంట పొలాలకు కేవలం 9 శాతం నీటిని అందించడం ఎంతవరకు సమంజసం. ఈ విషయంలో పాలకులు నిర్లక్ష్యం విడనాడాలి.శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం తెలుగు గంగ గాలేరు నగరి. హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టులు వెలిగొండ ప్రాజెక్టు. గుండ్రేవుల ప్రాజెక్ట్ .వేదవతి ప్రాజెక్ట్ లను పూర్తి చేస్తే రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలం అయి పరిశ్రమల స్థాపన జరుగుతుంది ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు అమరావతి మీద ఉన్న శ్రద్ధ పట్టుదల కరువు వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమ ఫెండింగ్ ప్రాజెక్టులు మీద పెట్టీ పూర్తి చేయాలి.రైతులు పండించిన పంటలు అరటి చీని . టమోటా ఉల్లి ధరలు కల్పించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాం అన్నారు.



# త్రిశూల ప్రతిష్టాపన మహోత్సవానికి తరలిరండి

### హిందూ జేఏసీ నాయకులు ఆహ్వానం



**పులివెందుల మేజర్న్యూస్ :** పులివెందుల మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో హిందూ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో త్రిశూల ప్రతిష్టాపన మహోత్సవ పూజా కార్యక్రమాలకు హాజరుకావాలని ఇంటింటికి వెళ్లి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా జేఏసీనాయకులు చదలవాడ శ్రీనివాసులు, కొప్పల శ్రీనివాస్ రెడ్డి, శివారెడ్డి మధు లు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ ఆదివారం పులివెందుల పట్టణ లో బంగారంగాల వీధి చివర పోలేరమ్మ దేవస్థానం నందు త్రిశూల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, సమస్త హిందూ బంధువులందరికీ తెలియజేయడం జరుగుతుందని, పులివెందులలో వందల సంవత్సరాల నుంచి గ్రామదేవతగా వెలసి ఉన్న పోలేరమ్మ తల్లి ఆలయం వద్ద త్రిశూల ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని ప్రతి ఇంటింటికి వెళ్లి తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటి నుండి పిరికిడు బియ్యం తీసుకువచ్చి అక్షింతలు తీసుకొని మీ ఇంటి పరిసర ప్రాంతాల్లో మరియు పొలాలలో చల్లుకోవడం వలన శుభం చేకూరుతుందని తెలిపారు. హిందూ బంధువులందరూ తరలివచ్చి త్రిశూల ప్రతిష్టాపన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ జేఏసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్లటూరు పంచాయతీ సర్పంచ్ మృతి





**పెండ్లిమర్రి, మేజర్న్యూస్ :** పెండ్లిమర్రి మండలం, వెల్లటూరు పంచాయతీ సర్పంచ్ కందనూరు మస్తాన్ బి కొన్ని నెలలుగా అనారోగ్య కారణాల తో హైదరాబాదులోని ప్రముఖ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయిం చుకుంటూ ఆరోగ్యం కుదుట పడకపోవడంతో గత కొద్దిరోజులుగా ఇంటి వద్దనే ఉన్న ఆమె మృతి చెందటంతో వెల్లటూరు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి... ఆమె 2021 ఏప్రిల్ లో జరిగిన పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసి ((ముక్కోనపు పోటీలో)) వైసిపి, టిడిపి మద్దతు దారులైన అభ్యర్థుల పై ఘన విజయం సాధించడం అప్పట్లో విశేషం... ఆమె మరణ వార్త తెలుసుకున్న వైసీపీ నాయకులు దుగ్గాయ పల్లి మల్లికార్జున రెడ్డి, వైసీపీ మాజీ ఎమ్మెల్యే పోచం రెడ్డి రవి రెడ్డి ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.. మండలంలోని పలువురు నాయకులు సర్పంచ్ భర్త, మరియు బీసీ నాయకుడు కందనూరు హుస్సేన్ సాహెబ్ ను, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు..

# రాజారెడ్డి- రాజీవ్ కాలనీలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం



**పులివెందుల మేజర్న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పార్నపల్లి రోడ్డు రాజారెడ్డి కాలనీ మరియు రాజీవ్ కాలనీ కొండారెడ్డి కాలనీలో యూ పి హెచ్ సి నగరిగుట్ట లో హెల్త్ అసిస్టెంట్ శేషగిరి నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటా డ్రై డే ఫ్రైడే కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటింటికి వెళ్లి లార్వా సర్వే ఫీవర్ సర్వే, జ్వర రక్తపుతలు నిర్వహిస్తూ, ఇంటి వద్ద నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించి దోమ వృద్ధి చెందకుండా మలేరియా డెంగ్యూ మొదలగు విష జ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, అంతేకాకుండా డ్రమ్ములు బానలు లో కూలర్లలో నీళ్లు ఎప్పటికప్పుడు తొలగించి శుభ్రంగా కడిగి ఆరబెట్టి వాడుకోవాలని ఇంటి పరిసర ప్రాంతాల్లో పాడుబడ్డ టైర్లు ఉన్న టెంకాయ చిప్పలు వాడి పడేసిన డిస్పోజల్స్ లేకుండా చూసుకోవాలని కాలనీలోని ప్రతి ఇంటి యజమానులకు యజమానురాలకు తెలియజేస్తూ ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లక్ష్మి సచివాలయం ఏ ఎన్ ఎమ్ స్వర్ణ, ఆశ వర్కర్ ఛాయాదేవి, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి జీవితం నేటి తరానికి ఆదర్శం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** సీతారాం ఏచూరి జీవితం నేటి తరానికి ఆదర్శమని శుక్రవారం ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా కలసపాడు మండలంలోని బస్టాండ్ దగ్గర ఆయన చిత్రపటానికి సిపిఎం మండల క్కార్యదర్శి సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సగిలి గురయ్య మాట్లాడుతూ.కార్మిక వర్గ పక్షపాతి పీడిత ప్రజల ప్రియతమ నేత సీతారాం ఏచూరి అని ఆయన అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దేశవ్యాప్తంగా అనేక ఆందోళన పోరాటాలు నిర్వహించిన గొప్ప వ్యక్తి అని ఆయన తెలిపారు. మతత్వం మరియు న్యాయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా ఏచూరి క్రమం తప్పకుండా పార్లమెంటులో జోక్యం చేసుకునే వారిని ఆయన అన్నారు. దేశంలో ఇందిరాగాంధీ సమయంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు జైలుకు కూడా వెళ్లారని ఆయన తెలిపారు . దేశంలో వామపక్ష మేధావాల్లో సీతారాం ఏచూరి ఒకరని ఆయన ఇవాళ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని ఆయన తెలిపారు .ఉత్తమ పార్లమెంటీరియన్ నేత అని, జాతీయస్థాయిలో సుందరయ్య తర్వాత రెండో వ్యక్తి సీతారాం ఏచూరి అని ఆయన తెలిపారు. విద్యార్థుల బోధన రీసెర్చ్ కోసం తన పార్టీవదేహాన్ని కూడా ఎయిమ్స్ మెడికల్ హాస్పిటల్ కు తమ కుటుంబ సభ్యులు అప్పజెప్పారని ఆయన తెలిపారు. తాడిత పీడిత అణగారిన వర్గాల ప్రజల కోసం అనునిత్యం పోరాడిన గొప్ప మహ నీయుడు సీతారాం ఏచూరి అని ఆయన అన్నారు ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోయేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు నాగురి వల్లి, షేక్ హుషాయిన్ పీరా, నత్త నెలు, తదిత కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజ్ఞాన సంపదను వివేచనతో ఉపయోగించుట అక్షరాస్యత



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టు అంతర్జాతీయ అక్షరాస్యత వారోత్సవాలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు అధ్యక్షత వహించి బాలికలకు విద్య అందించటం రేపటికి సాధికారత కల్పించడం అని తెలియ జేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ ఎస్.రామానాయుడు అక్షరాస్యత అనేది విజ్ఞాన సంపదను వివేచనతో వినియోగించటం పై ఆధారపడి ఉంటుందని, మారుతున్న కాలానుగుణంగా ప్రతి వ్యక్తి డిజిటలైజేషన్ లో కావలసిన విజ్ఞానాన్ని సంపాదించుకోవాలని,విద్య ఒక వ్యక్తికి జ్ఞానము, నైపుణ్యాలు, విలువలను అందించి వ్యక్తిగత జీవితాన్ని మెరుగు పరుస్తుందని, సమాజ అభివృద్ధికి తోడ్పడుతుందని, విద్య పేదరికాన్ని తగ్గించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని, విద్య ద్వారా ప్రజలు తమ హక్కులు బాధ్యతలు అర్థం చేసుకొని సృజనాత్మకతను పెంపొందించుకొని మంచి ఉద్యోగ అవకా శాలు పొందవచ్చుని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.బాలనారాయణ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ డాక్టర్ యు.శ్రీనిత, ఎన్. శ్రీని వాసులు రెడ్డి,డాక్టర్ కె.విజయలక్ష్మి మరియు విద్యార్థినిలు పాలు పొందారు.

## అక్షరాస్యత అన్నిటికన్నా విలువైంది

### ప్రిన్సిపాల్ నాగేంద్ర



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ప్రపంచ సంపదలన్నింటి కంటే అక్షరాస్యత ఎంతో విలువైందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. శుక్ర వారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభా గం ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత వారోత్సవ ముంగిపు వేడుకలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ అధికారి డా.ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ అక్షరాస్యతతో సంపూర్ణత సాధించేలా ప్రయత్నించాలని విధ్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటిల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అధ్యాపకులు డా.నాగలక్ష్మిదేవి, కిరణ్మయి, రామకృష్ణ, తేజేంద్ర, వినోద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 15 నుండి జరిగే రణభేరి జయప్రదం చేయండి

### యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మీరాజ పిలుపు




**చెన్నూరు మేజర్‌న్యూస్ :** చెన్నూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద శుక్రవారం రణభేరి కరపత్రాలను యుటిఎఫ్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యారంగా సమస్యల పరిష్కారంలోనూ మరియు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలోనూ తీవ్ర నిర్లక్ష్యం వహించడంతో గత ప్రభుత్వం పైన మూడు సంవత్సరాల కాలం పోరుబాట చేశామని. అయినా గత ప్రభుత్వం సందించకపోవడంతో తగిన మూల్యం చెల్లించుకోవడం జరిగిందని అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలల కాలం గడిచి పోయిందని. అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం ఉద్యోగులు ఉపాధ్యాయులు కార్మికుల సమస్యలు పరిష్కరించటంలో ఏమాత్రం చొరవ చూపకపోవడం తగదన్నారు.విద్యారంగ సమస్యలు నానాటికి ఉత్పన్నం అవుతున్నాయని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం ఆలోచించడం లేదన్నారు.ఈ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆర్థిక బకాయిలన్నీ చెల్లింపు జరిగి పిఆర్సి కమిటీ వేస్తారని ఐర్ 30% శాతం చెల్లిస్తారని ఆశించిన ఉద్యోగులకు ఉపాధ్యాయులకు భంగపాటు తప్ప మరొకటి లేదన్నారు. అలాగే పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ అన్ని రకాల పెన్షన్ బెనిఫిట్స్ ఇస్తారని ఆశించిన ఉద్యోగులకు ఉపాధ్యాయులకు నిరాశ మిగిలిందన్నారు.ముఖ్యమంత్రి నుండి ఇప్పటివరకు ఉద్యోగుల ఆర్థిక బకాయిలు చెల్లింపు పైన గాని అలాగే పిఆర్సి కమిటీ పైన గాని అయ్యారు ఇవ్వటం పోయిన గాని ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ గా రాష్ట్రవ్యాప్తంగా రణభేరి కార్యక్రమాన్ని ఈనెల 15 నుంచి 19 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పశ్చిమ రాయలసీమ రణభేరి కార్యక్రమం ఈనెల 15న కర్నూలు నుండి ప్రారంభమై 19న నంద్యాలలో ముగుస్తుందని తెలిపారు.అలాగే కడప జిల్లాలో 18వ తేదీన కడప నుండి ప్రారంభమై మైదుకూరులో ముగుస్తుందని తెలిపారు. అందుకోసం ఈ రణభేరి కార్యక్రమం కొరకు జిల్లాలోని ఉపాధ్యాయులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు వెంకటసుబ్బయ్య,మండల అధ్యక్షుడు నాగిరెడ్డి,జాన విజయ భాస్కర్,జయరాజ్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## దళిత రణభేరి కరపత్రాల ఆవిష్కరణ



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 24న విజయవాడలో జరిగే దళిత రణభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి ఓబయ్య జిల్లా ఇన్చార్జ్ డిఎస్ జయరామ్ బాలచంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా గుర్రప్ప మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఏకమై దళితులపై నిరంతరం దాడులు, దళిత స్త్రీలను మానభంగాలు చేయటం, హత్యలు చేస్తున్నారని దీనిని నిరసిస్తూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర రథసారథి రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా దళిత రణభేరి కార్యక్రమాన్ని చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ ప్రజలందరూ వేల సంఖ్యలో హాజరవుతున్న సందర్భంగా కడప జిల్లాల్లో ఏడు అసెంబ్లీ నుండి వందలాదిగా బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో కదిలి వచ్చి జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బేబీ, ప్రొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షులు కిరణ్, మైదుకూరు అసెంబ్లీ అధ్యక్షులు రాజా చంద్ర పాల్గొన్నారు

## ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

### సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణం బాకరాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఇస్లాంపురం లో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రోజున "ఫ్రైడే - డ్రైడే" కార్యక్రమము నిర్వహించడమైనది.ఈ సందర్భంగా ప్రజలకు మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు ఎలా వ్యాపిస్తాయి, వాటి నివారణకు తీసుకో వలసిన జాగ్రత్తలు, ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసు కోవడం, దోమల పెరుగుదల నివారణకు పాటించవలసిన చర్యల గురించి వివరించారు. అదేవిధంగా ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, ప్రజలు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి, నీటి నిల్వలను ఖాళీ చేసి, దోమల పెరుగుదలను అరికట్టాలని రాత్రి పూట తప్పని సరిగా దోమతెరాలు వాడాలి అని సిద్దయ్య తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సోమలింగారెడ్డి, సావిత్రి ఆశా కార్యకర్త ఇంద్రావతి పాల్గొన్నారు.

## విద్యార్థుల,కార్మిక,పీడిత ప్రజల సమస్యల పోరాటయోధుడు సీతారాం ఏచూరి

### సీఐటీయూ పులివెందుల కార్యదర్శి గఫూర్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** విద్యార్థుల సమస్యల పరిష్కారాలకై విద్యార్థి సంఘంలో ఉద్యమాల ప్రారంభించి,యువజన ఉద్యమాలు,కార్మికుల ఉద్యమాలు వారి సమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాటం చేసిన మాజీ సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఆయన ఉద్యమాలు నేటి యువతకు ఆదర్శమని సీఐటీయూ పులివెందుల కార్యదర్శి గఫూర్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా గఫూర్ డ్రైవింగ్ స్కూల్ నందు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ యుక్త వయసులోనే భారతదేశ రాజధాని ఢిల్లీలో ఉన్న జైఎన్ యూ యూనివర్సిటీలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ లో ఆయన ఉద్యమాలు ప్రారంభించి యువజన ఉద్యమాలు కార్మిక కర్షకుల పీడిత ప్రజల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన వారిలో మొదటి వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఢిల్లీ వరకు విద్యార్థి ఉద్యమాలలో ఉద్యమాల్లోనూ చురుకుగా పాల్గొని సిపిఎం పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శి గా 2015 సంవత్సరం విశాఖపట్నంలో ఎన్నికై దేశవ్యాప్తంగా సిపిఎం పార్టీ అనుబంధ సంస్థల ఉద్యమాలు నిర్వహించడానికి దిక్సూచిగా పనిచేసే తుది శ్వాస 2024 సంవత్సరంలో విడిచారు అనంతరం ఆయన పార్థవదేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధన కోసం ఢిల్లీలోని రీసెర్చ్ విద్యార్థుల కోసం హాస్పిటల్కు అందజేయడం జరిగినది.పలు పార్టీల నాయకులకు దేశ ప్రపంచ రాజకీయాల్లో దేశ ఆర్థిక వ్యవస్థను విధానాలపై విశ్లేషణ సభ్యుడిగా సేవలందించిన నాయకుడు సీతారాం ఏచూరి ఆయన ఉద్యమాలు నేటి యువతకు పూర్తి ఆదర్శంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చిన్న నరసింహులు,నారాయణరెడ్డి పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
శనివారం 13 సెప్టెంబర్ 2025

# డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని ఈగల్ టీం అధికారులు పేర్కొన్నారు, శుక్రవారం కడప నగరంలోని గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల యందు జిల్లా పోలీసు కళా జాగృతి బృందం, శక్తి టీం, నార్కోటిక్ టీమ్, ఈగల్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్, మాదక ద్రవ్యాల వల్ల జరిగే అనర్ధాలపై అవగాహన, కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పోలీస్ అధికారులు కోరారు. కళాశాల చుట్టుపక్కల డ్రగ్స్ అమ్మకాలు జరుగుతున్నట్లు తెలిస్తే, వెంటనే 1972 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు, తల్లిదండ్రులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సూచించారు, ఈ కార్యక్రమంలో భాగంగా శక్తి టీం అధికారులు విద్యార్థినిలతో ప్రస్తుత సమాజంలో మహిళల భద్రత గురించి రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక యాప్ ను రూపొందించిందని తమ సెల్లులో డౌన్లోడ్ చేసుకొని ఆపదలో ఉన్నప్పుడు ఉపయోగించుకోవాలని వారికి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జనార్దన్ రెడ్డి



ప్రిన్సిపల్ విజయరామిరెడ్డి చెన్నూరు పోలీస్ స్టేషన్ సిఐ శ్రీ కృష్ణారెడ్డి సిబ్బంది, ఫ్యాక్షన్ జోన్ ఎస్సై మరియు కళా జాగృతి ఇంచార్జ్ సుబ్రహ్మణ్యం , శక్తి టీం ఉమెన్ ఎస్సై శ్రీమతి శాంతమ్మ, కానిస్టేబుల్ జగన్మోహన్ రెడ్డి, నార్కోటిక్ సెల్ నుంచి మల్లయ్య ఈగల్ బృందం సభ్యులు అయూబ్ ఖాన్, గురు శేఖర్ లు పాల్గొన్నారు.

# పంచాయతీలలో ఇంటి పనులు, ఓ‌ఎచ్ ఎస్ ఆర్ టాక్స్ వసూలు చేయాలి

### జమ్మలమడుగు డి ఎల్ డి ఓ రామాంజనేయులు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** పంచాయతీ సంబంధించిన పన్నులను వెంటనే వసూలు చేయాలని జమ్మలమడుగు డి ఎల్ డి వో రామాంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం దువ్వూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గోసుల వీరారెడ్డి లతో కలిసి పంచాయతీ కార్యదర్శులు మరియు దువ్వూరు -1, దువ్వూరు -2 సచివాలయ సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎల్ డిఓ రామాంజనేయులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను వసూలు, ఓహెచ్ ఎస్ ఆర్ ట్యాంక్స్ శుభ్రతపై, జిఎస్ డబ్ల్యూఎస్ సర్వేస్ మీద దృష్టి పెట్టాలన్నారు. గ్రామ పంచాయతీలలో వెంటనే ఇంటి పనులు వసూలు చేయాలని సచివాలయల సిబ్బంది తో సమీక్షించడమైనది.

# పోలీస్ శాఖకు సేవలు అభినందనీయం

### బదిలీపై వెళ్తున్న ఆర్.ఐ వీరేష్ ను ఘనంగా సన్మానించిన ఎస్.పి అశోక్ కుమార్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పోలీస్ శాఖకు ఆర్.ఐ జి.వీరేష్ అందించిన సేవలు అభినందనీయమని జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ పేర్కొన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా చిత్తూరు జిల్లాకు బదిలీపై వెళు_న్న సందర్బంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందచేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా ఎస్.పి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ అప్పగించిన విధులను సమర్ధవంతంగా నిర్వర్తించారన్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో, వి.ఐ.పి ల రాక సందర్భంలో, ఇతర కీలక సందర్భాల్లో ఆర్.ఐ అంకితభావంతో విధులు నిర్వర్తించారని ఎస్.పి అభినందించారు.కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు , ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య ఆర్.ఐ లు శివరాముడు, శ్రీశైల రెడ్డి, టైటస్, సోమశేఖర్ నాయక్, ఆర్.ఎస్.ఐ లు వెంకటేశ్వర్లు, స్వామినాయక్, అప్పలనాయుడు, రామస్వామిరాజు, శ్రీనాధ్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# "సైబర్ క్రైమ్స్" పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలి

### నాబార్డ్ డీ.డీ.ఎం విజయ విహారి




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఆర్ధిక నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకొని జాగ్రత్త వహించాలని నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి విజయ విహారి పిలుపునిచ్చారు.శుక్రవారం భీమునిపాడు గ్రామంలో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రిజర్వు బ్యాంకు వారి సౌజన్యముతో నిర్వహించిన డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ కార్యక్రమానికి నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి విజయ విహారి తో పాటు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ పి. జనార్ధనం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ బ్యాంకు ఖాతాలు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. బ్యాంకు ఖాతాలు అప్డేట్ లో ఉంటే సామాజిక వ్యక్తిగత భద్రత కూడా వర్తిస్తుందని తెలిపారు. అధిక వడ్డీలకు ఆశపడి మోసపోవద్దని వారు హెచ్చరించారు. రిజర్వు బ్యాంకు ద్వారా గ్రామాలలో ప్రజలకు అవేర్నెస్ కలిగిస్తున్నఇలాంటి డిపాజిటర్ అవేర్నెస్ కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు .ఈ సందర్భంగా హెడ్స్ సంస్థ వారు ముద్రించిన కరపత్రాలను ,బ్రోచర్లు వారు ఆవిష్కరించారు. రాట కళాబృందం వారి కళాజాత, మ్యాజిక్ షో అధికారులను, ప్రజలను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుప్పన్నగారి రామకృష్ణారెడ్డి, హెడ్స్ సంస్థ అధ్యక్షులు పెరుగు కృష్ణయ్య యాదవ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె. ఉదయకుమార్, వెలుగు సిసి .సుబ్బరాయుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అక్షరాస్యత వారోత్సవాలు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దిన వారోత్సవాల సందర్భంగా ఎన్ఎస్ఎస్, జన విజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా జె.వి.వి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఏ.వి రమణయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కాజా హుస్సేన్, జె.వి.వి మ్యాజిక్ రాష్ట్ర కన్వీనర్ శ్రీ హరే రామ్ లు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ డిజిటల్ యుగంలో అక్షరాస్యతతో పాటు సాంకేతిక పరిజ్ఞానం అత్యంత అవసరమని సూచించారు. రమణయ్య విద్యార్థులు జీవన నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. హుస్సేన్ పాటల రూపంలో విద్య విలువను చాటి చెప్పారు. హరే రామ్ మ్యాజిక్ ప్రదర్శనతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలనపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ పి.ఓ డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక జ్ఞానాన్ని పంచుకుంటే సమాజం అభివృద్ధి చెందుతుందని, ఎల్లప్పుడూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సామాజిక సేవలో ముందుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుభాన్ సాహెబ్, అధ్యాపకులు అనురాధ లక్ష్మి, రాధా రామ్, రామేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, నరసింహారావు, నవనీశ్వర్ రెడ్డి, అయ్యవారు రెడ్డి, చంద్రాయుడు తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం

కడప క్రైమ్ మేజర్‌న్యూస్ : కడప నగరం మామిళ్ళ పల్లి లోని ఎన్.సి.సి బెటాలియన్ లో రహదారి భద్రత ట్రాఫిక్ నిబంధనలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ట్రాఫిక్ సి.ఐ జావీద్ మాట్లాడుతూ రోడ్డు మీద ఒక్కరు చేసే తప్పు మరొకరికి ప్రాణాపాయం కలిగించొచ్చు. హెల్మెట్ ధరించటం కేవలం చట్టానికి లోబడే కాదు అది మన భద్రత కోసమని తెలిపారు, మితి మీరిన వేగం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్స్ ఇవన్నీ ప్రమాదాలకే కాదు, ప్రాణ నష్టం వరకు తీసుకెళ్లే మార్గాలు అని సూచించారు, జీవితం విలువైనది. ఒక్క క్షణపు నిర్లక్ష్యం, జీవితాంతం బాధను మిగల్చవచ్చు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి, రోడ్డు ప్రమాదాలు నివారించడంలో భాగస్వాములవ్వాలని ట్రాఫిక్ సి.ఐ జావీద్ కోరారు. కార్యక్రమంలో ఎన్.సి.సి విద్యార్థులు, విద్యార్థినులు, ట్రాఫిక్ పోలీస్



సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యాప్ పొలంబడి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** గ్యాప్ పొలంబడి కార్యక్రమం ఈ. తంబళ్లపల్లె పంచాయతీ శింగరాయపల్లె గ్రామంలో లో నిర్వహించడం జరిగినది ,,, ప్రతి వారం శుక్రవారం గ్యాప్ పొలంబడి కార్యక్రమం శింగరాయపల్లె నందు నిర్వహించబడును , ఈ కార్యక్రమంలో తక్కువపెట్టుబడితో అధిక దిగుబడి సాధించడం మరియు నాణ్యమైన దిగుబడి పొందడం ముఖ్య ఉద్దేశము , గ్రామంలోని రైతులతో కలసి గ్యాప్ పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది రోజు కార్యక్రమంలో ఆకులు కత్తిరింపు ప్రయోగం నిర్వహించడం మరియు పర్యావరణ విశ్లేషణ చేయడం జరిగింది , ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తారణ అధికారి యం. ధనలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకులు కె.శ్రీనివాసులు , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది డి.యం.యం.టి రాజశేఖర్ రెడ్డి యూనిట్ ఇంచార్జి ఐ సి ఆర్ పి లు మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

### జూదం ఆడుతున్న వారిపై దాడులు - ఎస్సై తిరుపాల్ నాయక్

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్సై తిరుపాల్ నాయక్ హెచ్చరించారు. శుక్రవారం తన సిబ్బందితో కలిసి గండి-పులివెందుల బైపాస్ రోడ్డులో జూదం ఆడుతున్న వారిపై దాడులు నిర్వహించారు. ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న రూ.82 వేలు నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్టేషన్ కి తరలించి కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జూదం, మట్కా తదితర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా మెలగాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు.

## మాదక ద్రవ్యాల ఉచ్చులో పడొద్దు : సీఐ కృష్ణారెడ్డి



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** యువత మాదక ద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సీఐ కృష్ణారెడ్డి పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో పోలీసు కళా జాగృతి బృందం ఇన్‌ఛార్జ్ జి.నరసరామ్ వారి బృందం ఆధ్వర్యంలో "ఓ యువతా మేలుకో" నాటక ప్రదర్శన ద్వారా అవగాహనా నిర్వహించారు.మత్తు పదార్థాల వాడకం వల్ల ప్రజలకు వచ్చే ఆరోగ్య సమస్యలు,అనర్థాలు, సమాజంలోని రుగ్మతలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో యువత విద్యార్థులు "డ్రగ్స్"కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా వుంటూ మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నేరవేర్చి ఉన్నత శిఖరాలకు ఎదగాలని హితువు పలికారు.మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలన్నారు.అలాగే నార్కోటిక్ ఏఎస్ఐ మల్లయ్య, ఈగల్ టీం హెడ్ కానిస్టేబుల్ మాట్లాడుతూ యువతా మేలుకో-మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు - జీవితం ముద్దు, మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం - భవిష్యత్తును కాపాడుకుందాం అని నినాదాలు చేశారు.శక్తి టీం ఎస్సై శాంత వారి సిబ్బంది శక్తి యాప్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు."కళా-జాగృతి బృందం"ప్రదర్శన విద్యార్థులను విశేషంగా అలరించింది.ఈ కార్యక్రమంలో కాలేజీ చైర్మన్, ప్రిన్సిపాల్,అధ్యాపకులు వారి సిబ్బంది,చెన్నూరు పిఎస్ సిబ్బంది, కడప ఫ్యాక్షన్ జోన్ ఎస్సై సుబ్రమణ్యం,విద్యార్థులు పాల్గొన్నారు.

## కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో మహిళల ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** స్థానిక కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో సెప్టెంబర్ 12వ తేదీ ఉదయం 10 గంటలకు "హ్యాపీ యూట రస్ అండ్ హెల్తీ పీరియడ్స్" అనే అంశంపై మహిళల ఆరోగ్య అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఎస్.జే. సెమినార్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమం ప్రధానంగా విద్యార్థినులు, మహిళా సిబ్బందిని దృష్టిలో ఉంచుకొని నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పీఈఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్లో పీడియాట్రిక్స్ విభాగంలో సేవలంది స్తున్న కె. జయశ్రీ, ఫెమీ9 గ్రూప్కు చెందిన మెన్‌స్ట్రువల్ హైజీన్ ఎడ్యుకేటర్ ఎం. అనంత్ వనరులుగా హాజరై, విద్యార్థినులకు రుతుకాల పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ అంశాలపై కీలకమైన సమాచారాన్ని అందించారు. ఈ కార్యక్రమాన్ని యాంటీ-సెక్సువల్ హరాస్‌మెంట్ సెల్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్, హెల్త్ క్లబ్, మరియు స్టూడెంట్ యాక్టివిటీ కౌన్సిల్ సంయుక్తంగా నిర్వహించాయి. కార్యక్రమంలో ప్రొఫెసర్ జి. రాధ, ఎస్. శర్మిళబాను, కె. నివేదిత, బి. మనోరమ దేవి సమావేశకులుగా పాల్గొన్నా రు. ఈ సందర్భంగా కళాశాల మానేజింగ్ డైరెక్టర్ డా. కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. టీ.ఎన్. ప్రసాద్, మరియు హెచ్, ఎస్ విభాగాధిపతి డా. రామచంద్ర రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ఆశీర్వదించారు.

# బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి వసుతులపై ఆరా చేసిన రితేష్ రెడ్డి

**ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి..**

**ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల జబ్బులకు మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలి..**

**సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగా హన కల్పించి అప్రమత్తం చేయాలి..**

**పేదల ఆరోగ్యాన్నినిర్లక్ష్యం చేస్తే సహించం.**

**మెరుగైన వైద్య సేవలు అందించిన వారిని ప్రత్యేకంగా గుర్తించి ఆదరిస్తాం**

**జ్వరాలతో బాధపడుతున్న బాధితులను పరామర్శించిన బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ రితీష్ రెడ్డి**



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి వసుతులపై ఆరా చేసి తనిఖీ చేసిన బద్వేల్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి రితేష్ రెడ్డి. ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలిఅనిప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల జబ్బులకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచుకోవాలి వైద్య సిబ్బందికి సూచనలు ఇచ్చారు. బద్వేల్ మున్సిపాలిటీ లోని ప్రభుత్వ ఆసుపత్రి, శుక్రవారం నాడు అధికారులతో కలిసి టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిని వైద్యఅధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడుతూ సీజనల్ గా వచ్చే వ్యాధులు, విష జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. విష జ్వరాలు ప్రబలిన సమయంలో రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని సూచించారు. సీజనల్ విష జ్వరాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి మందులు, వైద్య పరికరాలను అందుబాటులో ఉంచుకొని విష జ్వరాలను సమర్ధవంతంగా ఎదుర్కొంటూ ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని అన్నారు. వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి రోగుల పట్ల వైద్య సిబ్బంది అమర్యాదగా ప్రవర్తించరాదని వారి జబ్బుకు నయమయ్యే మందులను అందజేసి వారికి పూర్తిగా సహకరించాలన్నారు. బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి చుట్టుపక్కల పరిసర ప్రాంతాల గ్రామాల నుంచి పేదలు ఎక్కువ శాతం వైద్య సేవలకు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తుంటారని వారి వ్యాధికి సంబంధించిన మందులను అందుబాటులో ఉంచుకోవాలని డాక్టర్లకు రితేష్ రెడ్డి తెలిపారు. అనంతరం జ్వరాలతో బాధపడుతున్న బాధితులను దగ్గరికి వెళ్లి




ఆప్యాయంగా పలకరించి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.పేదల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ఆసుపత్రికి వచ్చే బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించిన డాక్టర్లను ప్రత్యేకంగా గుర్తించి ఆదరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 1 కోటి 91 లక్షల 44 వేలు పలికిన ఎగ్జిబిషన్ టెండర్ దక్కించుకున్న శివకుమార్





**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు పట్టణంలో నిర్వహించే దసరా ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసే ఎగ్జిబిషన్ వేలం పాట శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ డేనియల్ జోసెఫ్ నేతృత్వంలో మున్సిపల్ ఎగ్జిబిషన్ టెండర్ వేలం పాట ప్రారంభమైంది. వేలంలో పాల్గొనే ప్రతి పాటదారుడు తప్పనిసరిగా 25 లక్షలు ముందుగా డిపాజిట్ చేయాలని తెలిపి 7 మంది పాటాదారులతో టెండర్ ప్రారంభమైంది. కాగా టెండర్ ప్రారంభమైన కొద్ది సేపటికే ప్రారంభంలో మొదట బాక్స్ టెండర్ లేదని మున్సిపల్ అధికారులు ప్రకటించారని, కాగా తిరిగి అర్ధాంతరంగా బాక్స్ టెండర్ ఉందని తెలపడంతో మొదట పాల్గొన్న ఏడు మంది పాటదారులలో ఇరువురు అర్ధాంతరంగా ఎలా బాక్స్ టెండర్ వుందని చెప్పడమేమిటని అధికారులతో వాగ్వాదానికి దిగడంతో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డి ఎగ్జిబిషన్ వేలంపాట మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేశారు. వేలంపాటలో పాల్గొన్న పాటదారులు కట్టిన 25 లక్షల డిపాజిట్ ను పాటాదారులకు మున్సిపల్ అధికారులు వెనక్కు ఇచ్చారు. కాగా తిరిగి మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు తిరిగి వేలంపాట ప్రారంభమైంది. మధ్యాహ్నం 8 మంది పాటదారులు వేలంలో పాల్గొన్నారు. మొదట 3 నుండి 3:10 వరకు బాక్స్ టెండర్ నిర్వహించిన అనంతరం పోటా పోటీగా జరిగిన బహిరంగ వేలంలో 1కోటి 76 లక్షల వరకు ఎగ్జిబిషన్ వేలంపాట సాకే పెద్దిరాజు అనే పాటదారుడు పాడారు. అనంతరం బాక్స్ టెండర్లు తెరిచిన మున్సిపల్ అధికారులు అందులో అత్యధికంగా ఒక కోటి 91 లక్షల 44 వేలకు శివకుమార్ అనే గుత్తేదారుడు టెండర్ వేయగా అతనికే దక్కినట్లుగా కమిషనర్, ఆర్వో ప్రకటించారు. హెచ్చు పాట దారుని డిపాజిట్ మొత్తం తప్ప మిగిలిన వారందరి డిపాజిట్ ను తిరిగి ఇవ్వటంతో పాటు, వేలం పాటలో గెలుపొందిన తర్వాత 5 రోజుల లోపు మొత్తం నగదు లేక బ్యాంకు గ్యారెంటీ రూపంలో చెల్లించాలని, తహసీల్దార్, ఫైర్, ఎలక్ట్రిసిటీ, పోలీసుల నుండి గుత్తేదారుడు నో అబ్జక్షన్ సర్టిఫికేట్ పొందాలని, మున్సిపల్ నియమావళి తప్పనిసరిగా పాటించాలని నిబంధనలు విధించారు.

## డిగ్రీ కళాశాల అధ్యాపకునికీ డాక్టరేట్

### సహచర అధ్యాపకులు హర్షం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంధాలయ అధ్యాపకుడు పి.మాధవరావుకీ గౌరవ డాక్టరేట్ లభించింది. గత మూడు దశాబ్దాల కాలం నుంచి గ్రంధాలయ శాఖలో అధ్యాపకునిగా పనిచేస్తున్న ఆయ న శ్రీవెంకటేశ్వర యూనివర్సీటికీ చెందిన డా.కె సురేంద్రబాబు పర్యవేక్షణలో పరిశోధన ప్రారంభించారు. అలాగే దేశ, రాష్ట్రస్థాయి సమావేశాల్లో అనేక పరి శోధనా పత్రాలు సమర్పించారు. తమ కళాశాలలో పనిచేస్తున్న మాధవరావుకు డాక్టరేట్ లభించడం పట్ల ప్రిన్సిపాల్ నాగేంద్ర, సహచర అధ్యాపకులు హర్షం వ్యక్తంచేశారు.

## వర్షం వస్తే చాలు ఇళ్లల్లోకి నీరు

### జమాలపల్లె హరిజనవాడ వాసుల ఆవేదన



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** జమాలపల్లె గ్రామంలోని హరిజనవాడ కాలనీ వాసులు వర్షం పడితే పూర్తిగా నీటిలో మునిగిపోతున్నారు. కాస్త మోస్తరు వర్షం పడితే చాలు ఇళ్లలోకి నీరు చేరి జనజీవనం స్తంభించిపోతోంది. ఇప్పటికే పలు మార్లు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. స్థానికుల వివరాల ప్రకారం, గతంలో కాలనీకి సమీపంలో ఉన్న ఒక కాలువ వర్షపు నీటిని బయటకు తరలించే దారిగా ఉండేది. కానీ కొందరు తమ వ్యవసాయ పనుల కోసం ఆ కాలువను పూడ్చి వేసిన కారణంగా, వర్షపు నీరు దారి తప్పి నేరుగా ఇళ్లలోకి వచ్చేస్తోంది. ఈ కాలనీకి సుమారు సగం ఇళ్లు వర్షాకాలంలో నీటిలో మునిగిపోయే పరిస్థితి ఉంది. వర్షం పడిన ప్రతీసారీ కాలనీవాసులు తమ సొంత ఖర్చులతో జెసిబి సాయంతో తాత్కాలికంగా కాలువ త్రవ్వించి నీరు బయటకు పోవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కానీ ఇది శాశ్వత పరిష్కారం కాదని, ప్రతి సంవత్సరం ఇదే కష్టాన్ని అనుభవిస్తున్నామని వారు వాపోతున్నారు. స్థానికులు చెబుతున్నట్లుగా, గత వైఎస్సార్ కాంగ్రెస్ హయాంలో సమస్యను అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని, తర్వాత తెలుగుదేశం పార్టీ నాయకులను సంప్రదించగా "మన ప్రభుత్వం వస్తే శాశ్వత పరిష్కారం చూపిస్తామని" హామీ ఇచ్చారని తెలిపారు. అయితే ప్రస్తుతం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా, ఇంకా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. "ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, కాలనీలో శాశ్వత డ్రైయినేజ్ వ్యవస్థను ఏర్పాటు చేసి, మేము ఈ నీటి ముప్పు నుండి విముక్తి పొందేలా చేయాలి. మా సమస్యను ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకుని చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఎస్.ఐ.కి సన్మానం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఎస్.ఐ. తిరుపాల్ నాయక్‌కీ ఘనంగా సన్మానించారు. ఆ సమితి సభ్యులు మహబూబ్ బాషా, కరిముల్లా, దర్బార్, గౌస్ పీర్ లు కలిసి శాలువ కప్పి తమ ఆత్మీయ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఏవైనా న్యాయపరమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ట్రాఫిక్ రూల్స్, వివిధ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, యువత చెడు అలవాట్లు, పక్కదారి పట్టకుండా హితబోధ చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఎస్సై సూచించారు.

## నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదు

### ఆధారాలు ఉంటే నిరూపించాలి – సవాల్ విసిరిన రమణారెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బద్వేలు నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి వెంట ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఉండానని తెలిపారు. రాజకీయాల్లో ఉంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ ఆర్థికంగా నా ఎదుగుదలను ఓర్వలేక కొంతమంది లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని తెలిపారు. తనపై గత రెండు రోజులుగా భూ ఆక్రమణలపై వస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తాను ఎక్కడా ఏ రకమైన భూములను ఆక్రమించలేదని పూర్తిగా అవాస్తవాలని స్పష్టం చేశారు. నా రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక కొంతమంది వ్యక్తులు తనపై నిరాధార ఆరోపణలు చేస్తూ దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. ఆధారాలుంటే నిరూపించాలని సవాల్ విసిరారు. రంగసముద్రం పంచాయతీలోని సర్వే నంబర్ 930/2లో 0.35 సెంట్ల స్థలానికి సంబంధించి భూమి లేని పరిస్థితిలోనూ వ్యక్తిగత పేరుమీద తప్పుడు ఎక్సెస్ రిజిస్టర్ చేయించుకున్నారు. దేవుని పేరు అడ్డం పెట్టుకొని పాలకొలను రాఘవేందర్ రెడ్డి, బైరిశెట్టి శ్రీనివాసులు తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకుని అధికారులను, ప్రజలను తప్పుదారి పట్టించడం ఎంతవరకు సమంజసమన్నారు.

## మైదుకూరులో ప్రభుత్వ ఉద్యోగుల సంఘ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని వినతి



**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు తాలూకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరపున అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులు కె. వీరాంజనేయులు శుక్రవారం కడప కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.విశ్వేశ్వర్ నాయుడును కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ కార్యకలాపాలు సమర్థవంతంగా కొనసాగేందుకు, సభ్యుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాలయ భవనం అత్యవసరమని వివరించారు. మైదుకూరులో భవన నిర్మాణం కోసం తగిన స్థలం కేటాయించాలని విజ్ఞప్తిజేశారు. సంఘం అభ్యర్థనను సానుకూలంగా పరిశీలిస్తామని జిల్లా రెవెన్యూ అధికారి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అధ్యక్షులు డి. వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులు కె. వీరాంజనేయులుతో పాటు సంఘ సభ్యుడు ఎం. శివగంగరాజు పాల్గొన్నారు.

# నేపాల్‌లో చిక్కుకున్న బద్వేల్ వాసులను సొంత గ్రామాలకు చేర్చడమే కూటమి ప్రభుత్వము లక్ష్యం..!

**వారిని సురక్షితంగా బద్వేల్ లు కూటమి ప్రభుత్వం - వీడియో కాల్ మంత్రి నారా లోకేష్ ధైర్యం చెప్పారని బాధితులు..**
**యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న బద్వేలు టిడిపి ఇన్‌చార్జి రితేష్ రెడ్డి - సురక్షితంగా ఇల్లు చేర్చిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన బాధితులు.**



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** ఆపదలో ఉన్న వారిని అక్కున చేర్చుకొని వారి సొంత గ్రామాలకు చేర్చడమే కూటమి ప్రభుత్వము లక్ష్యంమని బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ రితీష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేపాల్ ప్రదేశంలో పకృతి అందాలను వీచించేందుకు పర్యాటకులు సందర్శనకు వెళ్లిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు అక్కడ అల్లర్లలో విపత్కర పరిస్థితుల్లో చిక్కుకుపోయిన విషయం అందరికీ తెలిసినదే. నేపాల్ వెళ్లిన వారిలో బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని అశోక్ నగర్‌కు చెందిన మారెళ్ళ శ్రీనివాస్ సుశీల దంపతులు ఉన్నారన్న విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితీష్ రెడ్డి బాధితులతో ఫోనులో సంప్రదించి మీకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కూటమి ప్రభుత్వంలో మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మీ గ్రామానికి చేర్చేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నారని మీరు అధైర్యపడవద్దని వారికి భరోసా కల్పించారు. ఈ నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ చాకచక్యంగా వ్యవహరించి కేంద్ర విమానయాన శాఖతో మాట్లాడి ప్రత్యేక విమానం ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యాత్రికులను శుక్రవారం ఉదయం నేపాల్‌లో చంద్రశేఖర్ తదితరులను స్వస్థలాలకు చేర్చారు. బద్వేల్ పట్టణానికి చెందిన బాధితులు ను వారి స్వగృహానికి చేర్చారు. వారిని బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి రితేష్ రెడ్డి కలిసి నేపాల్‌లో జరిగిన సంఘటనలు అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ దంపతులు నేపాల్ ఘటన సంగతులను రితేష్ రెడ్డికి వివరిస్తూ మంత్రి నారా లోకేష్‌కు వాట్సప్ కాల్ ద్వారా నేపాల్‌లో ఉన్న విపత్కర పరిస్థితులు వివరించగా వారు మీరు ధైర్యంగా ఉండండి మిమ్మల్ని సురక్షితంగా ఇండియా తీసుకువచ్చే ఏర్పాట్లు చేస్తామని ధైర్యం చెప్పారన్నారు. స్పెషల్ ఫ్లైట్ ఏర్పాటుచేసి ఇండియా తీసుకువచ్చారని అక్కడ నుండి ప్రత్యేక వాహనాల్లో బద్వేల్‌లోని మా స్వగృహానికి తీసుకువచ్చారని వివరించారు. సురక్షితంగా ఇల్లు చేర్చిన కూటమి నాయకులకు, ఆపద అని చెప్పిన వెంటనే స్పందించి ఫోన్లో ధైర్యం చెబుతూ మా పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, రూమ్ ఏర్పాటుచేసి ప్రత్యేక విమానంలో తీసుకువచ్చిన మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని శ్రీనివాస్ దంపతులు రితేష్ రెడ్డికి తెలిపారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

### సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు అధికారులు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** అధికారులు గ్రామ సమస్యలపై దృష్టి సారించాలని జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య అన్నారు. మండల పరిషత్ సభా భవనం లో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం మండల ఉపాధ్యక్షులు మల్లు మోహన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రామాలలో పారిశుద్ధ్య పనులు విద్యుత్ తాగునీటి సమస్యలపై దృష్టి సారించి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ప్రజా ప్రతినిధులు తమ గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను లేవనెత్తారు. పోట్ల దుర్తి గ్రామంలో త్రాగునీటిలో పురుగులు వస్తున్నాయని ఆ గ్రామ ప్రజా ప్రతినిధులు సమావేశంలో తెలియపరిచారు. పంచాయతీలలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్, ఉపాధి, ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు తదితర అంశాలపై సంబంధిత అధికారులు సర్పంచులు ఎదుట వారి వెంట తెచ్చుకున్న సమాచారాన్ని చదివి వినిపించారు. వైరల్ జ్వరాలు డెంగ్యూ మలేరియా ప్రతి గ్రామంలో ప్రతి ఇంట్లో ఒకరికి ఉన్నాయని ప్రతి ఇంటికి వెళ్లి సందర్శించాలని ఆరోగ్యశాఖ అధికారులను అడగగా జ్వరాలు ఉన్న ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలియజేశారు. ఏపీవో గంగ భవాని మాట్లాడుతూ ప్రతి మహిళ సొంతంగా ఎదగడానికి లక్ష రూపాయల నుండి నాలుగు లక్షల రూపాయల వరకు బ్యాంకు నుండి రుణాలు ఇస్తున్నారని తెలిపారు. రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ రేషన్ కార్డుకు సంబంధించిన మార్పులు చేర్పులకు అవకాశం ఉందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఎంపీడీవో వెంకటరమణ గారు మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులు పారిశుద్ధ్యం తాగునీరు సమస్యలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులకు ఎమ్మెల్యే మాధవి శంకుస్థాపన



**కడప రూరల్, మేజర్ న్యూస్:** నగరంలోని జిల్లా పరిషత్ రోడ్డులో ఎస్సీ ఏపీ నిధులతో రూ, 27 లక్షల వ్యయంతో నిర్మించనున్న వీటి రోడ్డు పనులకు కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగర అభివృద్ధి దిశగా మరొక ముఖ్యమైన అడుగు పడిం దని చెప్పారు. రోడ్లు బాగుంటేనే రవాణా సౌకర్యాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు



**వేముల, మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని స్థానిక శ్రీ శక్తి భవన్ నందు శుక్రవారం ఉదయం వేముల వ్యవసాయ మరియు అనుబంధ రంగాల రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశాన్ని యాసిని జాయ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సెర్ప్ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు బ్యాంకు ల ద్వారా రైతులకి రుణాలు మంజూరు చేయడం, వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ మేకలు గొర్రెల పెంపకం, పుట్ట గొడుగులు పెంపకం పై ఆసక్తి చూపిన మహిళా రైతులకు రుణాలు మంజూరు చేయడానికి చర్యలు చేపట్టినట్లు వివరించారు. వేముల రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం తరఫున బోర్డు అఫ్ డైరెక్టర్ లు మార్కెటింగ్ మరియు ట్రేడింగ్ కార్యకలాపాలు చేపట్టాలని సూచించారు. రైతులు పండించిన పంటలను గ్రేడింగ్ చేయడము మరియు పంటలకు విలువల జోడింపు పద్ధతిలో మెరుగైన ఆదాయం సంపాదించడానికి మార్గాలను అన్వేషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ జ్యోతి, జైపాల్ గంగరాజు ,నాగేశ్వరి ,కోన హరికృష్ణ, ఎఫ్ పీ ఓ అకౌంటెంట్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# మట్కా ఆడుతున్న వ్యక్తి అరెస్టు

### కేసు నమోదు చేసిన ఎస్ఐ కొండారెడ్డి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల ఎస్సైకొండారెడ్డికి రాబడిన సమాచారం మేరకు పోరుమామిళ్ల పట్టణం బ్రాహ్మణ వీధికి చెందిన చల్లపల్లి సుబ్బరామయ్య అలియాస్ శివ అను వ్యక్తి పట్టణంలోని మలకత్వ వద్ద మట్కా అను జూదం ఆడుతుండగా అతనిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 12070/- రూపాయల నగదును, మూడు పేపర్లు మరియు ఒక బాల్ పెన్ ని స్వాదినం చేసుకొని ఇతని పైన మరియు ఇతనికి కమీషన్ ఇచ్చి మట్కా అను జూదం ఆడిపించే వ్యక్తి పైన కేసు నమోదు చేశారు.

# భారతీయ యువతకు చేగువేరా కంటే నేతాజీ సుభాష్ ఒక ఆదర్శప్రాయుడు కావాలి

## ఘనంగా ప్రారంభమైన ఏఐఎస్బి 9వ జాతీయ మహాసభలు

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** అఖిల భారత విద్యార్థి బ్లాక్ 9వ జాతీయ మహాసభలు కడప నగర వేదికగా శుక్రవారం నాడు ఘనంగా ప్రారంభమయ్యాయి. మహావీర్ సర్కిల్ నుండి ఎర్రముక్కపల్లి సంధ్యా సర్కిల్ మీదుగా జిల్లా పరిషత్ వరకు ర్యాలీగా వచ్చి, జిల్లా పరిషత్ దగ్గర బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో విద్యార్థులు ఉద్దేశించి దేవరాజన్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను విద్యార్థులకు అంగడి సరుకుల మార్చిందని, దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ విధానంలో కొనసాగుతుందని దీనివల్ల దేశ అభివృద్ధి కుంటుపడుతుందని వారు విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని, ప్రతి ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తానని మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులను విద్యార్థులను నరేంద్ర మోడీ ప్రభుత్వం నిలువున మోసం చేస్తుందని వారు వాపోయారు. దేశంలో విద్యా వ్యవస్థ కుంటుపడిందని, ముఖ్యంగా విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో కావలసిన మౌలిక వసతులు కల్పించకుండా, నూతన జాతీయ విద్యా విధానం పేరుతో నిరంకుశ పాలనతో ముందుకు సాగుతుందని వారు దుయ్యబాట్టారు. ప్రభుత్వ రంగా సంస్థలను, రైల్వే, యల్. ఐ. సి లాంటి సంస్థలను ప్రైవేటపరం చేస్తూ దేశాన్ని నాశనం చేస్తున్నారని పేర్కొన్నారు. విద్య వైద్యం రంగాలను పక్కనపెట్టి కార్పొరేట్ శక్తులైన అనిల్ అంబానీ ఆదాని ఒంటి శక్తులకు నరేంద్ర మోడీ దాసోహమై దేశాన్ని నాశనం చేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రోజులు పాటు జరిగే విద్యార్థి బ్లాక్ జాతీయ




మహాసభలలో విద్యారంగ సమస్యల పైన, భవిష్యత్ కార్యాచరణ రూపొందించి, నూతన జాతీయ కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు నారాయణ రెడ్డి మాట్లాడుతూ విభజన హామీలలో భాగంగా కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని చెప్పిన హామీని ఇప్పటికి అమలు చేయకుండా బీజేపీ ప్రభుత్వం మోసం చేస్తుందాన్నారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు తెలిపారు. విద్యార్థులు రాబోవు రోజుల్లో విద్య, ఉపాధి కోసం పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు

# దోమకాటు - ఆరోగ్యానికి చేటు

## సబ్ అధికారి సిద్దయ్య



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల అర్బన్ పరిధిలోని ఎస్.బి.ఐ .కాలనీ ఉన్న ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర స్కూల్ ను వైద్యాధికారి డాక్టర్ :శాంతి కుమార్ సందర్శించి విద్యార్థుల ఆరోగ్య సమస్యలు తెలుసుకొని దోమకాటు వల్ల వచ్చు వ్యాదుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో వైద్యాధికారి డాక్టర్: శాంతి కుమార్ మాట్లాడతూ దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ చికెన్ గునియా, బోదకాలు, మెదడు వాపు వ్యాధి మొదలగునవి వస్తాయని దోమ కాటుకు గురికాకుండా జాగ్రత్త తీసుకోవాలని డాక్టర్: శాంతి కుమార్ అన్నారు. సబ్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాత్రి సమయంలో తప్పకుండా దోమతెరలు వాడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సాయంత్రం ఐదు గంటల తరువాత తలుపులు, కిటికీలు మూసి ఉంచాలని, పనికిరాని ప్లాస్టిక్ సామాన్లు గాజు సీసాలు హాస్టల్ పరిసరాలకు దూరంగా ఉంచాలని భోజనానికి ముందు చేతులు శుభ్రం చేసుకోవాలి అని సిద్దయ్య అన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సతీష్ కుమార్, ఆరోగ్య కార్యకర్తలు సోమలింగారెడ్డి, ప్రశాంతి, ప్రిన్సిపాల్ రవికాంత్ ఆశా కార్యకర్త శిరీష పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందేలా చర్యలు

## పంపిణీ పర్యవేక్షించిన ఏవో



**రాజుపాళెం, మేజర్‌న్యూస్ :** యూరియా బస్తాలుకావలసిన రైతులకు అందరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని మండల వ్యవసాయ అధికారి ఎస్ శివరామకృష్ణారెడ్డి తెలిపారు శుక్రవారం మండల కేంద్రమైన రాజుపాళెం టంగుటూరు కొర్రపాడు గ్రామాల్లో రైతులకు యూరియాను పంపిణీ చేశారు 18 టన్నులు 400 బస్తాల యూరియాను రైతులకు అందజేశామన్నారు ఇంకా రెండు మూడు రోజుల్లో యూరియాను తెప్పించి రైతులకు పంపిణీ చేస్తామన్నారు రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామన్నారు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే యూరియాని విక్రయించాలని సంబంధిత ఫెర్టిలైజర్స్ దుకాణదారులకు సూచించారు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు

# ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చు

## హెల్త్ సూపర్వైజర్ చంద్రశేఖర్, సిహెచ్ఓ వైష్ణవి



**బద్వేల్ (కాశి నాయన) మేజర్‌న్యూస్ :** మన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చునని హెల్త్ సూపర్వైజర్ చంద్రశేఖర్,సిహెచ్ఓ వైష్ణవి అన్నారు. కాశినాయన మండలంలోని రెడ్డి కొట్టాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం చంద్రశేఖర్ ఆధ్వ ర్యంలో శుక్రవారంవిద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్, వైష్ణవి మాట్లాడుతూ ఇంటి పరిస రాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాల న్నారు. మరుగు దొడ్డికి వెళ్లి వచ్చాక తప్పనిసరిగా సబ్బుతో చేతులు శుభ్రం చేసుకో వాలన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలన్నారు. దగ్గు,జలుబు, జ్వరం తదితర వ్యాధులు వచ్చినప్పుడు ప్రైవేటు ఆసు పత్రులకు వెళ్లి డబ్బు వృధా చేసుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవాలన్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తితే గ్రామంలో అందు బాటులో ఉన్న ఆశా కార్యకర్తను, ఏఎన్ఎం ను సంప్రదించాలన్నారు. కుర్ కురేలు, కూల్ డ్రింక్స్, ఫాస్ట్ ఫుడ్స్ మానుకోవాలన్నారు. పాఠశాలలో సర ఫరా చేసే చిక్కీలు, గుడ్లు, రాగిజావ విద్యార్థుల ఆరోగ్యానికి చాలా మంచి దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఆదిలక్ష్మి, ఆశా కార్యకర్తలు సుహా సిని,భారతి ఉపాధ్యాయులు దాదా పీర్,వెంకటసుబ్బయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకేజాబ్ మేళా




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న నేషనల్ అకాడమి ఆఫ్ కన్స్ట్రక్షన్ లో శుక్రవారం జాబ్ మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అథిదిగా న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ యం. రాకేష్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ నెలలో జాబ్ మేళా జిల్లా లోని నియోజక వర్గాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మీ విద్యార్హతలకు అనుగుణంగా ఈ జాబ్ మేళాకు హాజరై మీకు నచ్చిన ఉద్యోగంలో స్థిరపడాలని తెలిపారు. నిరుద్యోగ యువతి యువకులకు ప్రభుత్వం జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని అందరూ సద్వినియోగం చేసుకోవలని తెలిపారు. 10 కంపెనీలు పాల్గొన్నాయని దాదాపు 500 నియామకాలు ఉన్నాయి కావున, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాలో ఆదిత్య బిర్లా గార్మెంట్స్, శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్, సంయు గ్లాస్, పుస్కల్, యంగ్ ఇండియా, ఏ ఐ ఎల్ డిక్షన్,చానల్ ప్లే , కంపెనీలు పాలుగొన్నాయి. ఈ జాబ్ మేళా కు 226 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 114 మంది సెలెక్ట్ అయ్యారని తెలిపారు.

# కామ్రేడ్ సీతారామచూరి ప్రథమ వర్ధంతి

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని అంబేద్కర్ భవనం నందు కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సిపిఎం మండల పార్టీ ఆధ్వర్యంలో ఆయన ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పోరుమామిళ్ల మండల కార్యదర్శి యన్ భైరవప్రసాదు మాట్లాడుతూ సీతారాం ఏచూరి అలు పెరగని ఎర్రజెండా వీరుడని, పోరాటానికి స్ఫూర్తిదాత, ఎర్రజెండా తన జీవితం అని, జీవితకాలంగా ఎర్రజెండా కోసం బ్రతికి తన దేహాన్ని వదిలిన మహనీయుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి అని కొనియాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్సిస్ సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా, 1992 నుండి సెప్టెంబర్ 2024 వరకు ఆయన మరణించేంత సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులుగా ఉన్నారు. పార్టీగా గతంలో పశ్చిమ బెంగాల్ పార్లమెంటు సభ్యులు గా రాజ్యసభ సభ్యుడిగా ఆయన ఉన్నారు విశాఖపట్నం లో జరిగిన సిపిఎం మహాసభల్లో కామ్రేడ్ సీతారామయ్య ఏచూరి గారు ఐదో ప్రధాన అఖిలభారదర్శక ఎన్నికయ్యారు అన్నారు ప్రముఖ రాజకీయవేత్త గా సిపిఎం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారామ ఏచూరి 72 సంవత్సరాల వయసులో ఆయన కన్ను మూశాలన్నారు. ఆయన ఆశయ సాధన కోసం సిపిఎం పార్టీగా పెద్ద ఎత్తున



పనిచేయాలని వారి సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఎం పోరుమామిళ్ల మండల కమిటీ సభ్యులు బీబీ, కుసులూరు రవి, బాబు, చిన్నయ్య, గురయ్య, రమణయ్య , రాజశేఖర్, వళి, సాయి, వెంకటమ్మ ,దీనమ్మ తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి శాల నూతన అధ్యక్షులు గా

## అయ్యపు వెంకట సురేష్ బాబు ఏకగ్రీవ ఎన్నిక

**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారి మఠం లో వెలసిన శ్రీ వాసవికన్యకాపరమేశ్వరి దేవస్థానం కు అధ్యక్షులుగా అయ్యపు వెంకట సురేష్ బాబు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో అధ్యక్షులు గా ఉన్న బన్నూరు కృష్ణ మూర్తి స్థానంలో అయ్యపు వెంకట సురేష్ బాబు ను కమిటీ సభ్యులు, కుల పెద్దలు అందరూ కలిసి ఏకగ్రీవంగా నియమించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అయ్యపు వెంకటసురేష్ బాబు కు అమ్మవారి శాల అధ్యక్ష పదవి రావడం పట్ల తన స్నేహితులు, బంధువులు ఆనందం వ్యక్తం చేశారు.



# సామరస్యంగా సమస్యల పరిష్కారానికి వేదిక లోక్ అదాలత్

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** లోక్ అదాలత్ అనేది వివాదాలను కోర్టు వెలుపల సామరస్య పూర్వకంగా పరిష్కరించడానికి ఒక వేదిక. ఇది న్యాయ సేవల చట్టం, 1987 ప్రకారం చట్టబద్ధమైన హోదాను కలిగి ఉంటుంది మరియు కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, ట్రాఫిక్ చలాన్లు వంటి అనేక రకాల కేసులను పరిష్కరిస్తుంది. లోక్ అదాలత్‌లు న్యాయమూర్తులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలతో కూడిన బెంచ్‌లను కలిగి ఉంటాయి, వీరు పార్టీల మధ్య రాజీ కుదిర్చి, త్వరితగతిన, ఉచితంగా పరిష్కారాలను అందిస్తారు.

**లోక్ అదాలత్ యొక్క లక్షణాలు:**

ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం: ఇది న్యాయస్థానంలో కేసు నడుస్తున్నప్పుడు లేదా వ్యాజ్యానికి ముందు దశలో పెండింగ్‌లో ఉన్న వివాదాలను పరిష్కరించే ఒక యంత్రాంగం.

**చట్టబద్ధమైన హోదా:** లోక్ అదాలత్‌లకు లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్, 1987 కింద చట్ట బద్ధమైన హోదా ఇవ్వబడింది. సామరస్యపూర్వక పరిష్కారం: పార్టీలు తమ కేసులను సామరస్యంగా, రాజీ పద్ధతిలో పరిష్కరించుకోవడానికి ఇది సహాయ పడుతుంది.

**ఉచిత సేవలు:** లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించడానికి ఎలాంటి కోర్టు రుసుము ఉండదు. త్వరిత పరిష్కారం: వ్యాజ్య ప్రక్రియను వేగవంతం చేయడానికి, కోర్టులపై భారాన్ని తగ్గించడానికి లోక్ అదాలత్‌లు ఉపయోగపడతాయి. ప్రజలకు అందుబాటు: న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న వివాదాలు లేదా న్యాయస్థానానికి ముందు దశలో ఉన్న వివాదాలు ఉన్నవారు లోక్ అదాలత్‌లో తమ కేసులను పరిష్కరించుకోవడానికి దరఖాస్తు చేసుకోవచ్చు.

**లోక్ అదాలత్ యొక్క ప్రయోజనాలు:** త్వరితగతిన పరిష్కారం: కేసులను త్వరితగతిన పరిష్కరిస్తుంది, దీనివల్ల సమయం ఆదా అవుతుంది.

**తక్కువ ఖర్చు:** కోర్టు ఫీజులు లేకుండా వివాదాలు పరిష్కరించబడతాయి.

**రాజీ:** వివాదంలో పాల్గొన్న పార్టీల మధ్య సామరస్యపూర్వక పరిష్కారానికి దారితీస్తుంది. న్యాయస్థాన వ్యవస్థపై భారం తగ్గుతుంది: తక్కువ కేసులను న్యాయస్థానాలకు తీసుకువెళ్లడం ద్వారా కోర్టులపై భారం తగ్గుతుంది. అవార్డుకు చట్టబద్ధత: లోక్ అదాలత్ ఇచ్చిన అవార్డు ఒక సివిల్ కోర్టు డిక్రీతో సమానమైన చట్టబద్ధమైన హోదాను కలిగి ఉంటుంది. లోక్ అదాలత్ (ప్రజా న్యాయస్థానం) అనేది కోర్టు వెలుపల వివాదాలను సామరస్యంగా పరిష్కరించే ఒక వేదిక. దీనికి లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్, 1987 ప్రకారం చట్టబద్ధమైన హోదా ఉంది. న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసులు లేదా న్యాయానికి ముందు దశలో ఉన్న వివాదాలను మధ్యవర్తిత్వం మరియు రాజీ ద్వారా పరిష్కరించడానికి ఇది ఉపయోగపడుతుంది. లోక్ అదాలత్‌లు జ్యుడీషియల్ అధికారులు, న్యాయవాదులు మరియు సామాజిక కార్యకర్తలతో కూడిన బెంచ్‌లను కలిగి ఉంటాయి. లోక్ అదాలత్ లక్ష్యాలు మరియు ప్రయోజనాలు

**సామరస్య పూర్వక పరిష్కారం:** వివాదాలను త్వరగా, తక్కువ ఖర్చుతో, మరియు శాంతి యుతంగా పరిష్కరించడం దీని ప్రధాన ఉద్దేశ్యం.

**చట్టబద్ధత:** లోక్ అదాలత్ ఇచ్చే అవార్డు (నిర్ణయం) ఒక సివిల్ కోర్టు డిక్రీగా పరిగణించబడుతుంది మరియు అది అంతిమమైనది.

**పెండింగ్ కేసుల తగ్గింపు:** న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్న కేసులను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది.

**బలహీన వర్గాలకు సహాయం:** సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత మరియు సమర్థవంతమైన న్యాయ సేవలను అందించడం దీనిలో ఒక భాగం.

లోక్ అదాలత్‌లు పరిష్కరించే వివాదాలు ఆస్తి వివాదాలు, ఆర్థిక వివాదాలు, కుటుంబ వివాదాలు, ట్రాఫిక్ చలాన్ల వంటి చిన్న చిన్న కేసులు.

**ఎలా పనిచేస్తుంది..?:** లోక్ అదాలత్‌కు ఏ కోర్టులోనైనా పెండింగ్‌లో ఉన్న కేసును లేదా న్యాయానికి ముందు దశలో ఉన్న వివాదాన్ని పంపవచ్చు.

ఒక లోక్ అదాలత్ బెంచ్ పార్టీల మధ్య రాజీని చేరుకోవడానికి ప్రయత్నిస్తుంది. వివాదం పరిష్కరించబడినప్పుడు, లోక్ అదాలత్ ఇచ్చే నిర్ణయం సివిల్ కోర్టు డిక్రీకి సమానం మరియు అంతిమమైనది.

## నేడు జాతీయ లోక్ అదాలత్



# బడుగు జీవుల ఆత్మబంధువు ఏచూరి




**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** సీతారాం ఏచూరి తొలి వర్ధంతి కార్యక్రమంలో బీమా ఉద్యోగుల సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి సీతారాం ఏచూరి, జ్యోతిబసు, హరికిషన్ సింగ్ సుర్జిత్ లాంటి భవిష్యత్ దర్శనం చేయగలిగిన నాయకులు లేకపోవడం దేశానికి తీవ్రమైన లోటు అని బీమా ఉద్యోగుల సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి అన్నారు. స్థానిక యూనియన్ కార్యాలయంలో శుక్రవారం సీతారాం ఏచూరి తొలి వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడారు. సీతారాం ఏచూరి ఇన్సూరెన్స్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో తమకు సంఘీభావంగా నిలిచారని అన్నారు. యూపీఏ 1 ప్రభుత్వం కొన్ని ప్రజానుకూల నిర్ణయాలను అమలు చేసింది అంటే అందుకు కారణం సీతారాం ఏచూరి నెలకొల్పిన విధాన ప్రాతిపదిక కారణమని అన్నారు. కార్మికుల, బడుగుజీవుల, అణచివేతకు గురయ్యే వర్గాలకు ఆయన ఆత్మబంధువు అని అన్నారు. ఆయన రెండు దఫాలు రాజ్యసభ సభ్యుడిగా చేసిన ఉపన్యాసాలు చాలా అర్థవంతమైనవి అని అన్నారు. విభేదాలు ఉన్నా స్నేహంగా ఉండగలగడం, సిద్ధాంతాలు వేరైనా గౌరవించుకోవడం ఆయన నుండి నేర్చుకోదగిన అంశమని అన్నారు. ఆయన నమ్మిన విలువలకు కట్టుబడి పనిచేయడమే ఆయనకు ఇచ్చే సరైన నివాళి అవుతుందని రఘునాథరెడ్డి అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు అవధానం శ్రీనివాస్, జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యులు అక్బర్ బాషా, ఇతర నాయకులు అమీనా పర్వీన్, శశికళ, రాజు, కుమార్, హనుమ, సాదక్, గౌస్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# వై. వి. యూ.లో వాక్-ఇన్ ఇంటర్వ్యూలు

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** యోగి వేమన యూనివర్సిటీ క్యాంపస్ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ విభాగానికి గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం కోసం వాక్ ఇన్ ఇంటర్వ్యూ ఈనెల 16వ తేదీ ఉదయం 10.00 గంటలకు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్ తెలిపారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ లో ఉన్న 2 గెస్ట్ ప్యాకల్టీకి 55శాతం మార్కులతో బి.పి.ఎడ్., ఎం.పి.ఎడ్. జాతీయ/ఐయుటీ స్థాయి టోర్నమెంట్లలో క్రీడలలో పాల్గొనడం/పతకం గెలుచుకున్నవారు అలానే పిహెచ్.డి./సెట్/నెట్ అర్హతలు ఉండాలన్నారు. యోగాలో గెస్ట్ ఫ్యాకల్టీకి ఎమ్మెస్సీ (యోగా), నెట్/సెట్ అర్హతలు కలిగిన వారు అర్హులన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు బయో-డేటా, సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీల సెట్‌తో నేరుగా వైవీయూలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్‌లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావలన్నారు. వివరాల కోసం డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యు.వైవీయూ.ఇన్‌ని సందర్శించాలని సూచించారు.

# నేడు ప్రొద్దుటూరులో పవర్ కట్

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ పట్టణ డిఈఈ శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణానికి విద్యుత్ సరఫరా చేసే 33/11 కేవీ ఉప కేంద్రాలు, విద్యుత్ లైన్లు, డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్ ఫార్మర్లు నిర్వహణ పనుల కోసం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అయితే జాతీయ లోక్ అదాలత్ కోసం కోర్టు ఫీడర్ లో నిరంతర విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు.

# నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

**చెన్నూరు, మేజర్‌న్యూస్:** రెండవ శనివారం దృష్ట్యా మండలంలోని సబ్ స్టేషన్లలో విద్యుత్ ప్రసారానికి మరమ్మ తులు చేయవలసిన ఉన్నందున చెన్నూరు మండలంలోని సబ్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్తు మరమ్మతుల దృష్ట్యా సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్తు ఏఈ రామలింగారెడ్డి శుక్రవారం తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సర ఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. వినియోగదారులు సహకరిం చాలని ఆయన కోరారు.

# సీతారాం ఏచూరి ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

**కార్మిక వర్గ ప్రియతమ నేత సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన సిపిఎం నాయకులు. సీతారాం ఏచూరి జీవితం నేటి తరానికి ఆదర్శమని ప్రతి కార్యకర్త ఏచూరిని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలి సిపిఎం పట్టణ కార్యదర్శి కే.శీను పిలుపునిచ్చారు**

**బద్వేల్, మేజర్‌న్యూస్:** సీతారాం ఏచూరి జీవితం నేటి తరానికి ఆదర్శమని ప్రతి కార్యకర్త ఏచూరి గారిని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి కే శీను పిలుపునిచ్చారు శుక్రవారం సుందరయ్య భవనం నందు సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కే శీను మాట్లాడుతూకార్మిక వరకు పక్షపాతి పీడిత ప్రజల ప్రియతమ నేత సీతారాం ఏచూరి అని ఆయన అన్నారు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దేశవ్యాప్తంగా అనేక ఆందోళన పోరాటాలు నిర్వహించిన గొప్ప వ్యక్తి అని ఆయన అన్నారు మత్తత్వం మరియు నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా ఏచూరి క్రమం తప్పకుండా పార్లమెంటులో జోక్యం చేసుకునే వారిని ఆయన అన్నారు దేశంలో ఇందిరా గాంధీ సమయంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు జైలుకు కూడా వెళ్లారని ఆయన తెలిపారు దేశంలో వామపక్ష మేధావులలో సీతారాం ఏచూరి ఒకరిని ఆయన ఇవాళ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని ఆయన తెలిపారు ఉత్తమ పార్లమెంటరీ నేతా అని జాతీయస్థాయిలో సుందరయ్య తర్వాత రెండో వ్యక్తి సీతారాం ఏచూరి అని ఆయన తెలిపారు విద్యార్థుల బోధన రీసెర్చ్ కోసం తన పార్థవ దేహాన్ని కూడా ఎయిమ్స్ మెడికల్ హాస్పిటల్కు తమ కుటుంబ సభ్యులు అప్ప చెప్పారని ఆయన




తెలిపారు పీడత అణగారిన వర్గాల ప్రజల కోసం అనునిత్యం పోరాడిన గొప్ప మహానీయుడు సీతారాం ఏచూరి అని ఆయన అన్నారు ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోయేందుకు పార్టీ కార్యకర్తలు ఆయనను ఆదర్శంగా తీసుకొని కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని, కే శివ, సుబ్బరాయుడు, అనంతమ్మ, శాఖా కార్యదర్శులు బాలమ్మ, మస్తాన్ బి,మూర ప్రసాద్,పిసి కొండయ్య,నాయకులు బాలస్వామి, రాజగోపాల్, వెంకటేశ్వర్లు, వెంకటపతి, బాల గురవయ్య, లక్ష్మమ్మ, సుబ్బలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా స్కూల్‌లో వెజిటేబుల్స్ డే

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** స్థానిక అక్కాయపల్లె సాయిబాబా ప్రైమరీ స్కూల్ యందు వెజిటేబుల్స్ డే' ను ఘనంగా జరిపారు. ఈ సంధర్భముగా వైస్ చైర్మన్ సాయి సుధీర్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ వెజిటేబుల్స్ యొక్క ప్రాధాన్యత తెలియాలనే ఉద్దేశ్యంతోనే ఈ రోజు సాయిబాబా ప్రైమరీ స్కూల్ యందు ఘనంగా వెజిటేబుల్స్ డే నిర్వహిస్తున్నామని, వెజిటేబుల్స్ ఏ విటమిన్ లభ్యం అవుతుందో తెలియజేసి పిల్లల యొక్క ఆరోగ్యం కోసం అవగాహన కలిపించడం జరిగినది. చిన్న వయసు నుండే మంచి ఆహార అలవాట్లు అలవరచుకోవాలని, తినేటటువంటి భోజనంలో కూరగాయలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇంఛార్జీ ఉమాదేవి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. వివిధ కూరకాయల రూపములో విద్యార్థుల వేషధారణ తల్లిదండ్రులను ఆకట్టుకొన్నాయి.



## నేడు విద్యుత్ సరఫరా 9 గంటల నుంచి 1 గంట వరకు అంతరాయం..!

**విద్యుత్ డిఈ కుళ్ళయప్ప - ఏ.ఈ తలారి శివకుమార్**

**బద్వేల్ / గోపవరం, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని విద్యుత్ కేంద్రంలో రెండో శనివారం కావున రేపు ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 1.00 గంటలకు గంటల వరకు విద్యుత్ సరఫరా లో 33/11కెవి సబ్‌స్టేషన్ అయిన టువంటి గోపవరం మండలంగానుగ పెంట, శ్రీనివాసపురం మరియు పీ.పీ. కుంట సబ్‌స్టేషన్‌ల పరిధిలోని అన్ని గ్రామాలకు మరియు వ్యవసాయా నికి అంతరాయం ఉంటుంది. కావున ప్రజలు అందరూ సహకరించవలసినదిగా కోరడమైనది.

## శీతోరుపల్లి నుంచి పాత సంగటి మెటల్ రోడ్డు పనులకు శ్రీకారం

**ప్రజల చిరకాల కోరికకు స్పందించిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి**
**టిడిపి నేత కూలూరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో పనులకు ప్రారంభం**
**మెటల్ రోడ్డుతో ప్రజలకు ప్రయాణ సౌకర్యం, అభివృద్ధికి తోడ్పాటు**



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని శీతోరుపల్లి గ్రామ ప్రజల అభ్యర్థనపై స్పందించిన కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, శీతోరుపల్లి నుంచి పాత సంగటి పల్లి మెటల్ రోడ్డు నిర్మాణానికి (ఎంజి ఎన్ ఆర్ ఈ జిఎస్) కింద రూ 20 లక్షలు శాంక్షన్ చేపించిన ఎమ్మెల్యే, శుక్రవారం టిడిపి నాయకుడు కూలూరు ప్రతాప రెడ్డి, సంబంధిత ఏఈతో కలిసి రోడ్డు పనులను ప్రారంభించారు, ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పుత్తా కుటుంబం ప్రజల క్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు, రోడ్డు నిర్మాణంతో ప్రజలకు ప్రయాణంలో ఎంతో సౌకర్యం కలుగుతుందన్నారు, ఇది నేరుగా ప్రజల అభివృద్ధికి దోహదపడే పని గ్రామ ప్రజల తరపున టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ రోడ్డుతో గ్రామాల మధ్య వాణిజ్య, ఆరోగ్య, విద్యా ప్రయాణాలు వేగవంతమవుతాయని చుట్టుపక్కల రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు..

## నేడు మధ్యాహ్నం 12 వరకు విద్యుత్‌కు అంతరాయం

**కలసపాడు, మేజర్‌న్యూస్:** నేడు 13-09-2025 తేది (రెండవ శనివారము) ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 132/33 కె.వి సబ్ స్టేషన్ పోరుమామిళ్ళ నందు మరమ్మత్తులు జరుగుచున్నందున , కలసపాడు, సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు పిడుగుపల్లె సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు బ్రాహ్మణ పల్లె సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు రామాపురం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయము ఉంటుందని పోరుమామిళ్ళ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.రవిచంద్రశేఖర్ కలసపాడు ఇన్చార్జి అసిస్టెంట్ ఇంజనీర్ మహేష్ తెలియజేశారు. రైతులు ప్రజలు సహకరించవలసిందిగా కోరడమైనది. వారు అన్నారు.

## ఇరువురికి జైలు శిక్ష, జరిమానా విధించిన కోర్టు

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: పోరుమామిళ్ళ ఫారెస్ట్ రేంజ్ లో 2019 ఎర్రచందనం కేసులో మల్లేపల్లి కి చెందిన ముద్దాయిలు కప్పల రమేష్ ,గురుప్రసాద్ లకు తిరుపతి కోర్టు 5 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 6 లక్షలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వేముల, మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని స్థానిక వి.కొత్తపల్లిలో ఉన్నటువంటి 33/11కేవీ వి. కొత్తపల్లి సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ లైన్స్ మరమ్మతులు కారణం గా ఉదయం 9 గంటల నుండి 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు అని కావున అందుకు వినియోగ దారులు, ప్రజలు రైతు సోదరులు సహకరించాలని వేముల మండలం విద్యుత్ ఏ.ఈ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

# ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్‌కు సన్మానం



**కలసపాడు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన సాధనకారి రంతు ను దూలంవారిపల్లె టిడిపి నాయకులు సన్మానించడం జరిగింది. . టి ఎన్ టి యు సి. రాష్ట్ర కార్యదర్శి పి ఓబయ్య. జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి ఒడ్డెపోగు సత్యం. టిడిపి ఇన్చార్జి కొండే పోగు సుధాకర్. జిల్లా రైతు సంఘ కార్యదర్శి పి పోలయ్య ఎంపీ పి స్కూల్ చైర్మన్ వద్దేపోగు ఆగస్టీన్. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుఒడ్డెపోగు తిమోతి. టిడిపి యువ నాయకుడు ఒడ్డెపోగు ప్రసన్నకుమార్. జనసేన కార్య కర్త దండు రంగయ్య. టిడిపి కార్యకర్తలు నాయకులు కొరపాటి మోహన్ ఒడ్డెపోగు రవికుమార్ వద్ద పోగు సురేష్ కుమార్ ఒడ్డెపోగు సుధీర్ కుమార్.. టిడిపి నాయకులు పంజాగాలా సంజీవ రాయుడు కే.కృష్ణపర్ పాల్గొని ఘనం గా సన్మానించడం జరిగింది

## బదిలీ అవుతున్న సుధా పరిమళకి ఘనంగా వీడ్కోలు



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండల పరిధిలోని లెక్కలవారిపల్లె ప్రాథమిక పాఠశాల నుండి బదిలీపై డాంఖాన్ పల్లి ప్రాథమిక పాఠశాలకు వెళ్లిన ఉత్తమ ఉపాధ్యాయురాలు సుధా పరిమళకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలితకుమారి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధి కారులు పద్మలత, నరహరిశర్మలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ సుధా పరిమళ నిబద్ధతతో అకుంఠిత దీక్షతో విధులు నిర్వహించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు ఎంతగానో దోహద పడిందని తెలిపారు.విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి గ్రామ ప్రజలలో మంచి పేరు సంపాదించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ టీచర్స్ యూనియన్ నాయకులు పాలకొండయ్య, మల్లేశ్వర రెడ్డి,రాజు,చంద్రశేఖర్, కిరణ్ కుమార్, నారాయణ ప్రసాద్ మహిళా ఉపాధ్యాయులు భారతి, నీలావతి, శ్రీదేవి, పద్మజ, అపర్ణ, ఇందిరా రిటైర్డ్ టీచర్ వీరలక్షుమ్మ ఇంకా ఉపాధ్యాయిని ఉపా ధ్యాయులు , విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## ప్రమాదవశాత్తు కింద పడి వ్యక్తికి తీవ్ర గాయాలు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల జేఎన్టీయూ కాలేజీ సమీపంలోని జూనియర్ కళాశాల వద్ద ఒక వ్యక్తి కింద పడి తీవ్ర గాయాలతో పడి ఉన్న సంఘటన శు క్రవారం రాత్రి 7:30 సమయంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే అటుగా వెళుతున్న వాహనదారులు పాదచారులు గమనించి ఎవరు గుర్తు తెలియని వ్యక్తి కింద పడి ఉన్నాడని గ్రహిం చి అతని వద్దకు వెళ్లి మాట్లాడుతుండగా వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనానికి ఫోన్ చేయగా ఎంత సేపటికి రాకపోవడం తో ఆటోలో వైద్య చికిత్సల కోసం ఆసుపత్రి తరలించడం జరిగిందన్నారు. ఏది ఏమైనప్పటికీ పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## పన్ను బకాయిలను త్వరగా వసూలు చేయాలి

**డీఎల్పీఓ విజయభాస్కర్ రెడ్డి**



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** పంచాయతీల అభివృద్ధికి తోడ్పడే పన్ను వసూలను తొందరగా వసూలు చేయాలని డిఎల్పిఓ విజయభాస్కర్ రెడ్డి పంచాయితీ కార్యదర్శి రామసుబ్బారెడ్డికి సూచించారు.మండలంలోని రాచినాయపల్లెలో శుక్రవారం సర్పంచ్ సొంట్టం నారాయణ రెడ్డి సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో చేపట్టిన చెరువు వేలంపాట డిఎల్పిఓ విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం ఆయన రామనపల్లె గ్రామపంచాయతీని సందర్శించి అక్కడ జరిగే స్వామిత్వ రీసర్వేని పరిశీలన చేసి సర్వేను త్వరగా పూర్తిచేయాలని సూచించారు. అనంతరం చెన్నూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో పన్నుబకాయిలను వసూలు పై పంచాయతీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొండి బకాయిలను తొందరగా వసూలు చేయాలని ఆదేశించారు.ప్రస్తుత పరిస్థితుల్లో కేవలం పన్ను బకాయిలే అన్ని రకాలుగా ఉపయోగ పడతాయన్నారు. పన్ను వసూలులో నిర్లక్ష్యం చేయకుండా ఇప్పటికైనా వీలైనంత తొందరగాపన్నును పూర్తిగా వసూలు చేయాలని చెప్పారు.ఈ పన్నులను పంచాయతీ ఆదాయాన్ని చేకూర్చి అభివృద్ధి పనులకు ఉపయోగపడేలా చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సురేష్ బాబు,ఆయా గ్రామ పంచాయతీల సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహానందీశ్వర ట్రేడర్స్ లో 173 యూరియా బస్తాలు సీజ్

**యూరియాను అధిక ధరలకు విక్రయించారని 6ఎ కేస్**
**జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు చంద్ర నాయక్**

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరు నందు ఉన్న మహానందీశ్వర ట్రేడర్స్ కు సంబందించిన వారు గురువారం రాత్రి సమయములో యూరియ బస్తాలను అక్రమాముగా తరలించి నారు. ఈ మేరకు సంబందిత అధికారులు కడప జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు చంద్రా నాయక్, మైదుకూరు సహాయ వ్యవ సాయ సంచాలకులు కృష్ణమూర్తి, దువ్వూరు మండల వ్యవసాయ అధికారి అమరనాథ్ రెడ్డి, దువ్వూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్‌లు శుక్రవారం ఉదయం సదరు మహానందీశ్వర ట్రేడర్స్ ను సందర్శించి, అక్కడ పనిచేస్తున్న చాగంరెడ్డి వినీత్ కుమార్ రెడ్డి ద్వారా సంబంధిత రికార్డులను తనిఖీ చేయగా సదరు రికార్డుల యందు నమోదు అయిన యూరియా నిల్వలు తనిఖీ చేయగా 200 బస్తాలలో 27 బస్తాలు తక్కువగా ఉన్నట్లు, సదరు 27 బస్తాలను మహానందీశ్వర ట్రేడర్స్ వారు ప్రజలను మోసగించి అధిక ధరలకు అమ్మి,అక్రమ లాభం పొందినట్లు విచారణలో తెలియడమైనది. అంతట మహానం దీశ్వర ట్రేడర్స్ వారి వద్ద మిగిలి ఉన్న 173 బస్తాలను స్వాధిన పరుచు కొని సదరు విషయంపై జాయింట్ కలెక్టర్ కోర్టు కు 65(ఎ)



ఈసీ యాక్ట్ కేసుగా నమోదు చేసి పంపిస్తూ, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకొనవలసినదిగా దువ్వూరు పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కి ఫిర్యాదు చేయగా. సదరు ఫిర్యాదు మేరకు దువ్వూరు పోలీస్ స్టేషన్ నందు కేసు చేసినట్టు అధికారులు తెలిపారు

# పార్నపల్లి గ్రామాలలో మెడికల్ క్యాంపు

### లింగాల డాక్టర్ ప్రసన్నకుమార్



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పార్నపల్లి గ్రామంలో శుక్రవారం డాక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ వర్షాకాలం విషజ్వరాలు వస్తున్న సందర్భంగా ఆ గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించి ప్రజలకు అందుబాటులో షుగర్ పరీక్షలు, బీపీ పరీక్షలు, విరేచనాలకు, విష జ్వరాలకు మొదలగు వాటికి పరీక్షలు చేసి మెడిసిన్ అందుబాటులో ఉంటాయని ఆయన అన్నారు. అలాగే లింగాల పిహెచ్‌లో సీజన్ వ్యాధులకు అన్ని పరీక్షలు అందుబాటులో కలవని లింగాల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని డాక్టర్ ప్రసన్న కుమార్ అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే హెచ్ పి, ఏఎన్ఎం, రాజశ్రీ,ఆశా వర్కర్లు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎగువ తంబళ్లపల్లె ఆయకట్టు చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువును నింపండి - వైసిపి నాయకులు



కలసపాడు, మేజర్‌న్యూస్: ఎగువ తంబళ్ల పల్లె వైయస్సార్సీపి నాయకులు గంగసాని నారాయణరెడ్డి ఆయకట్టు మాజీ ప్రెసిడెంట్ గంగసాని వెంకటరెడ్డి మాట్లాడుతూ కలసపాడు మండలం ఎగువ తంబళ్లపల్లె పంచాయతీలో తెలుగుగంగ ఎడమ కాలువ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వార నీటిని తరలించి తెలుగుగంగ కాలువ పై భాగాన ఉన్న తడుకు చెరువు కుదూల వారి పల్లి చెరువుకు కుంటకు, నీరు నింపితే చుట్టుపక్కల ఉన్న గ్రామాల రైతులకు, బోర్లకు నీటిమట్టం పెరుగుతుంది చెరువును నింపి త్రాగు నీరు, సాగునీరు సమస్య పరిష్కరించి కలసపాడు, కాశినాయన మండలాల్లోని అనేక గ్రామాల ప్రజలను రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని గత 20 సంవత్సరాలనుండి అనేక మార్లు, అధికారుల, రాజకీయ నాయకుల దృష్టికి తీసుక వెళ్లినను పరిష్కరించ లేని సమస్యను గత ప్రభుత్వంలో, కడప పార్లమెంట్ సభ్యులు,పెద్దలు వై.యస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా తదితర నాయకులు కలసిన ఒక వేదిక పై రైతులందరిది, సమస్యను వారి దృష్టికి తీసుక వెళ్లిన సుమారు 75రోజుల లోపల యుద్ద ప్రాతిపదికన,సంబంధిత అధికారులచే, పనులు, 18 కోట్ల రూపాయలు,ప్రభుత్వ నిధులు మంజూరు చేయించి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వార చెరువులకు,ఎన్నికలకు ముందే, తెలుగుగంగ ఎడమ కాలువ నీరు చెరువులకు, విడుదల చేసి త్రాగునీరు, సాగునీరు సమస్య నుండి రైతులను, రైతుకూలీలను,ఆదుకున్న ఘనత వై యస్ ఆర్ సీపీ పార్టీ నాయకులదే. ,కానీ పై సమస్య గురించి,ఏ నాడు పట్టించుకోని, స్థానిక టీడీపీ నాయకులు, తాలూక నాయకులతో ఎన్నికల తర్వాత కొన్ని నెలలకు చాల అట్టహాసంగా, రి.ఓపెన్ చేసి పూలమాలలు వేసి సంకలు గుద్దుకొని సంతోష పడినారు. ఇటీవల సుమారు 25 రోజుల కిందట తెలుగు గంగ ఎడమ కాలువకు నీరు వదలినారు. ఇప్పటికి ఒక్క చుక్క నీరు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వార వదలలేదు.మోటార్లు రిపేరి, ట్రాన్సు ఫార్మర్ రిపేరి అని కాలయాపన చేస్తున్నారు,గత ప్రభుత్వం త్వరితగతిన పనులు పూర్తి చేయుటకు తన స్వంత పొలం ఇచ్చి సహకరించినందుకు అక్కడ వాచ్ మెన్ గా పనిచేస్తున్న ఒక పేద నిరుద్యోగ రైతు బిడ్డపై కక్ష కట్టి రాజకీయ అధికార బలంతో అధికారులపై వత్తిడి తెచ్చి, అతనిని తొలగించిన అధికార పలుకుబడి ఇప్పుడు ఏమైంది కేవలం కక్ష సాధింపుకు తప్ప, పేద ప్రజలకు, రైతులకు నాయకులు ఉపయోగ పడరా? ఈరోజు రైతులు,ఎంత పెద్ద యెత్తున మొత్తుకున్నా మీకుచలనం రాదా?,ఇప్పటికైన సంబంధిత అధికారులు , అధికార పార్టీల నాయకుల చొరవ చూసుకొని చెరువులకు నీరు విడుదల చేస్తే చెరువులకు దగ్గర ఉన్న గ్రామాలలో పొలాలలో ఉన్న బోర్లకు నీటిమట్టం పెరుగుతుందని అదేవిధంగా గ్రామాలలో త్రాగునీటి సమస్యలు ఉండవని వెంటనే ఎగువ తమ్ములపల్లె చెరువుకు నీరు నింపాలని వైఎస్ఆర్సీపీ నాయకులు తెలిపారు.

# స్వచ్ఛ వేంపల్లెకు ప్రత్యేక కృషి చేయండి

### ఇఓ నాగభూషణం రెడ్డికి ఘన సత్కారం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక గ్రామ పంచాయతీని స్వచ్ఛ వేంపల్లెగా తీర్చిదిద్దాలని, అందుకు ప్రత్యేక కృషి చేయాలని ఎంపిటిసిలు కోరారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో ఇఓ నాగభూషణం రెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం గత ఆరు నెలల నుంచి ఇఓ లేనందున వేంపల్లె గ్రామ పంచాయతీలో వివిధ సమస్యలు తలెత్తాయని, వీటిపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ఎంపిటిసిలు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, బాబాఫరీఫ్, హబిబుల్లా (ఎంహెచ్), భారతి, కోఆప్షన్ సభ్యుడు అస్సానయ్య, వార్డుసభ్యుడు షుకూర్, నాయకులు ముత్యాల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా సమయంలో రద్దు చేసిన రైలు అన్నిటిని కమలాపురంలో ఆపాలి

### లేకపోతే దశల వారి ఆందోళన తప్పదు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.చంద్రశేఖర్ డిమాండ్



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కరోనా కంటే ముందు రేణిగుంట నుండి గుంతకల్ మీదుగా వెళ్లే ప్రతి రైలు కమలాపురంలో ఆగేవని వాటన్నిటినీ కరోనా పేరుతో రద్దు చేశారని వాటిని తక్షణం పునరుద్ధరించి కమలాపురంలో ఆగేలా చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి .చంద్రశేఖర్ రైల్వే అధికారులను డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం కమలాపురంలో పలు ఎక్స్ప్రెస్ రైలు ఆగేవని ఇప్పుడు కేవలం వెంకటాద్రి ఎక్స్ప్రెస్ గుంటూరు ఎక్స్ప్రెస్ ఈ రెండు ట్రైన్లు ఆగుతున్నాయని వీటితోపాటు హుబ్లీ ఎక్స్ప్రెస్ ప్యాసింజర్ నంద్యాల డెమో ఎక్స్ప్రెస్లు మాత్రమే కమలాపురం రైల్వే స్టేషన్ లో ఆగుతున్నట్లు ఆయన తెలిపారు కరోనా కంటే ముందు రాయలసీమ ఎక్స్ప్రెస్ ఎగ్మోర్ ఎక్స్ప్రెస్ చెన్నై వెళ్లే మెయిల్ ఎక్స్ప్రెస్ ముంబై దాదర్ తిరుమల ఎక్స్ప్రెస్ రైలు కన్యాకుమారి ఎక్స్ప్రెస్ తదితర రైళ్లను కమలాపురం రైల్వే స్టేషన్ లో ఆపాలని కమలాపురం పరిసర ప్రాంతాల్లో కమలాపురం మైదుకూరు నియోజకవర్గాల్లోని పలు మండలాల్లోని అనేకమందికి ఈ రైల్వే స్టేషన్ సౌలభ్యంగా ఉన్న నేపథ్యంలో ఇక్కడ రైళ్లు ఆగకపోవడం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు కడప పార్లమెంట్ సభ్యులు కమలాపురం రైల్వే స్టేషన్ ఫైనాన్స్ సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని పక్కనే ఉన్న కొండాపురం లో కొన్ని రైలు నాకే విధంగా ప్రయత్నించిన ఎంపీ కమలాపురం నియోజకవర్గం పైన రైల్వే స్టేషన్ పైన ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు చిన్న మండల కేంద్రమైన కొండాపురంలో కొన్ని రైళ్లను ఆపడానికి చొరవ చేసిన ఎంపీ కమలాపురం రైల్వే స్టేషన్ లో ఈ రైలు ఆపడానికి చొరవ చూపాలని అదేవిధంగా స్థానిక ప్రతినిధులు కూడా అటువైపున ఆలోచించాలని ఆయన కోరారు నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో ఉన్న నేపథ్యంలో ప్రతి రైలును ఇక్కడ ఆపేలా చర్యలు తీసుకోవాలని కరోనా కంటే ముందు నిలుపుదల చేసినటువంటి కొండాపురం నందలూరు రాజంపేట కోడూరు తదితర రైల్వే స్టేషన్లలో అనేక రైళ్లు ఆగుతున్నట్లు ఆయన తెలిపారు అదే విధంగా కమలాపురం రైల్వే స్టేషన్ లో అన్ని రైలను ఆపే విధంగా రైల్వే అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ రెండు నియోజకవర్గాల్లోని ప్రజలు అటు ముంబై ఇటు చెన్నై తిరుపతి విశాఖపట్నం విజయవాడ కేంద్రాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సమయపాలన లేని సమయాల్లో అటు ఎర్రగుంట్ల ఇటు కడపకు వెళ్లి రైలు ఎక్కాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు నియోజకవర్గ కేంద్రానికి దగ్గరలో ఉన్న భారతి సిమెంట్ పరిశ్రమలో పనిచేసేటువంటి అనేకమంది కార్మికులు ఉద్యోగులు ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణం కమలాపురం రైల్వే స్టేషన్లో రైలు ఆ పడానికి రైల్వే అధికారులు చొరవ చూపాలన్నారు లేనిపక్షంలో ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు తక్షణం రైల్వే అధికారులు స్పందించి కమలాపురం రైల్వే స్టేషన్ లో కరోనా కంటే ముందు ఆగుతున్న రైలు అన్నిటిని ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా కమలాపురం రైల్వే స్టేషన్ లో రైళ్లు ఆపుదలకు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# ఐదు రోజుల క్రితమే మరణించిన వ్యక్తికి అంత్యక్రియలు

### అభి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కమలాపురం నగరం పంచాయతీలోని వికలాంగుల కాలనీకి చెందిన షేక్.మౌలాలి (78) ఇతనికి అందరూ ఉండి ఎవరూ లేని అనాధగా బిక్షటను చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉండేవాడు. ఇతను అనారోగ్యంతో గత ఐదు రోజుల క్రితం మరణించారు. దుర్వాసన రావడంతో ఇరుగు పొరుగువారు గమనించి అక్కడికి వెళ్లి చూడలేని దుస్థితి. ఎందుకంటే ఆయన మరణించి ఐదు రోజులు అవుతుంది . కానీ అక్కడ ఉన్నవారు చరవాణి ద్వారా అభిచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్. విజయ్ బాబుకు విషయం తెలియజేశారు. అక్కడికి ట్రస్ట్ సభ్యుడు,ముదిరాజ్ అధ్యక్షులు రాము, చైర్మన్ విజయ్ బాబు వెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభి ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ అనాధలను అభాగ్యులను ఆదరించడం అన్నం పెట్టడం మహా పుణ్యకార్యం అన్నారు, అలాగే ఎవరు లేకుండా మరణించిన వారికి మేమున్నామంటూ అనాధగా కాకుండా సంప్రదాయపద్ధంగా అంత్యక్రియలు నిర్వహిస్తున్నామని అన్నారు, ఎన్ని కష్టాలొచ్చినా ఎదుర్కొంటూ మానవత్వం కలిగిన మాకు దైవానుగ్రహంతోనే కార్యక్రమాలన్నీ ట్రస్ట్ ద్వారా చేస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

# దేశానికి కావలసింది దేవాలయాలు కాదు క్రీడా మైదానాలు

### ఆర్. వి. రమణ.. టూర్స్ అండ్ ట్రావెల్స్ ఎండి.



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** పెండ్లిమర్రి మండలం గంగనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శివ శంకర్ రెడ్డి ఆహ్వాన%శీ% మేరకు ఆర్ వి టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ వి రమణ ఈరోజు పాఠశాలకు విచ్చేసి విద్యార్థులందరికీ మిఠాయిలు పంచి ,, అలాగే లక్ష రూపాయల నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు... ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశానికి కావలసింది దేవాలయాలు కాదని క్రీడా మైదానాలు అవసరమని, పాఠశాల మరియు మండలంలోని క్రీడాకారులు తమ ఊరికి, రాష్ట్రానికి, దేశానికే పేరు ప్రతిష్టలు తేవలసిన అవసరం ఉందని అందుకోసం మెరుగైన సౌకర్యాలు అందించటానికి, జాతీయ స్థాయిలో పథకాలు సాధించడానికి నా వంతు సహాయం ఎప్పుడైనా ఉంటుందని భరోసా ఇచ్చారు.. పాఠశాల విద్యార్థులు ఆర్ వి రమణ గారి గురించి మాట్లాడుతూ, మా వ్యాయామ ఉపాధ్యాయుడు ఆహ్వానించిన మేరకు పాఠశాలకు వచ్చి మాకు చేసిన సహాయానికి కృతజ్ఞతలని మా వ్యాయామ ఉపాధ్యాయుని ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో పథకం సాధించి, మళ్లీ మిమ్మల్ని ఇక్కడికి వచ్చేలా ఆహ్వానం పలుకుతామని వారు ఆయనకు హామీ ఇవ్వటం విశేషం.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇక్బాల్, రవిశంకర్, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు గౌస్, దశరథ రామిరెడ్డి, తేజోవతి , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు...